

అభివృద్ధికి ఆధ్యులు మంత్రి అనగాని సత్యప్రసాద్

7 లో...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

శనివారం | 10 జనవరి 2026 | పేజీలు 8






International
DELHI PUBLIC SCHOOL
CBSE AFFILIATION NO : 130739
A UNIT OF DELHI PUBLIC SCHOOL INTERNATIONAL SCHOOL ORGANIZATION
AREPALLI RAOD, CHERUKUPALLI (M),PONNAPALLI (V),BAPATLA DIST, AP

CHAIRMAN - IDPS
PYNAM YEDUKONDALA REDDY
7799797931, 7799797932
7799797936, 9398476247

# థాయిలాండ్‌లో జరిగే వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు నాగరాజు ఎంపిక

**సూర్యప్రతినిధి, బాపట్ల**

జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026లో మూడు పతకాలు సాధించి, అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపికైన బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. నాగరాజును జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అభినందించారు. నాగరాజు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడలలో గెలుపొందిన పతకాలు, సర్టిఫికెట్లను చూపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నాగరాజును పతకాలతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో



స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.నాగరాజు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 6, 7 తేదీలలో ఎయిమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026 క్రీడా పోటీలలో అథ్లెటిక్స్ విభాగంలో 40 ప్లస్ కేటగిరీలో పోటీపడి, షాట్‌పుట్, డిస్కస్ త్రో లలో పసిడి పతకాలు, జావలిన్ త్రో లో రజత పతకం సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ఎంతో అభినందనీయమన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడలలో కూడా నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు వస్తుండడం ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. థాయిలాండ్‌లో జరగనున్న వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో కూడా సత్తా చాటి, దేశానికి, రాష్ట్రానికి, జిల్లా పోలీస్ శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.నాగరాజు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఆదర్శ మరియు శ్రీ సాయిరామ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు, ముగ్గుల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో అందరినీ అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయ భాస్కర్, సునీత సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బూదవాడలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది. బూదవాడ గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి (95) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకువచ్చారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటికి సమాచారం అందించారు. అవయవదాన కమిటి ప్రతినిధులు గుంటూరు శంకర కంటి వైద్యశాలకు సమాచారం అందించారు. వైద్యులు శృతి బృందం బూదవాడ వచ్చి సుబ్బారెడ్డి కార్నియాలు సేకరించారు. నేత్రదానం చేసినందుకు దాత భార్య ఆదిలక్ష్మి, కుమారుడు వెంకారెడ్డి, కోడలు, సుబ్బరావమ్మ, కుమార్తెలు లక్ష్మి రాజ్యం, వీరారెడ్డి, చంద్రమ్మ, శేఖర్ రెడ్డి, సుబ్బరావమ్మ గోపాల రెడ్డిలను క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు, అలవల రాఘవరెడ్డి, క్లబ్ సభ్యులు అలవల శ్రీనివాసరెడ్డి, బద్రిరెడ్డి దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అవార్డుకు ఎంపికైన శ్రీనివాసరెడ్డి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వివేకానంద విద్యా గ్రామీణా టభివృద్ధి సంస్థ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా అందించే "వివేకానంద పురస్కారం 2026 మండలంలోనిఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తుమ్మ శ్రీనివాసరెడ్డి ఈ అవార్డుకు ఎంపికయ్యారు.ఈయన వ్యాయామ ఉపాధ్యాయులుగా విద్యార్థిని,విద్యార్థులను ఆటపాటలలో చక్కగా తీర్చిదిద్దుతూ జాతీయ రాష్ట్ర అవార్డులను తీసుకొస్తూ యోగా ఆసనాలలో తనదైన ముద్ర వేసి అవార్డులను తీసుకుంటూ,భగవద్గీత ఆధ్యాత్మిక విషయాల్లో ప్రత్యేక ప్రతిభ కనపరుస్తూ వచ్చారు.వీరి విశేష కృషికి గుర్తిం పుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అవార్డు ఎంపిక సంఘం శుక్రవారం తెలియపరిచింది. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా జనవరి 12వ తేదీ ఐలవరంలో ఈ అవార్డును సంస్థ అధ్యక్షులు జంజనం హేమశంకరరావు,కార్యదర్శి బూదాటి జ్యోతిలక్ష్మి లు అందజేయనున్నారు. కార్యక్రమంలో పొన్నపల్లి సత్యనారాయణ,చింతల మురళీకృష్ణ, చందలూరి నరసింహారావు,దీపాల శివప్రసాద్,వామనపల్లి కోటేశ్వరరావు, కొసనం భాస్కర వెంకటరమణ,మాచర్ల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మోదుగుల



బాపట్ల మేజర్‌న్యూస్: వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ని తాడేపల్లి లోని కార్యాలయము నందు మర్యాద పూర్వకంగా కలసి దుశ్యాలువాతో సత్కరించి నూతన & సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కార్యదర్శి మోదుగుల బసవపున్నారెడ్డి.



## బాపట్ల పట్టణం సుందరవనంగా తీర్చిదిద్దుతాం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి బాపట్ల జిల్లా కేంద్రంగా పురపాలక సంఘం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న మున్సిపల్ అధికారులను అభినందించారు. సకాలంలో పన్నులు చెల్లించండి పట్టణ అభివృద్ధికి సహకరించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.

## ఆరోరోజుకు శ్రీరామ నామస్మరణ కోటి మహోత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కి చెందిన అద్దెపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షేత్రం లో 75వ శ్రీరామ నామ స్మరణ కోటి వజ్రోత్సవ మహోత్సవాలు శుక్రవారం నాటికి ఆరవ రోజుకు చేరాయి. ఉదయం గం 4 లకు జై మార్కండేయ భజన భక్త సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రభాత సేవ నిర్వహించారు.ఏడు గంటలకు శ్రీ కోదండరామ ప్రభువుకు సహస్రనామార్చన పూజ జరిపారు అనంతరం విరాళాలు అందించిన దాతల పేర్లతో గోత్రనామాలతో పూజలు నిర్వహించారు.గం 8.లకు శ్రీరామ యజ్ఞాన్ని జరిపారు.యజ్ఞంలో బొలిశెట్టి సునీల్ కుమార్..శ్రీలక్ష్మి,కాటా బొత్తుని అనంత పద్మనాభ సాంబశివరావు..దేవి,డొక్కు సుబ్బారావు..నాంచారమ్మ,గోలి వేణుగోపాలరావు..ప్రసన్నలక్ష్మి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం తాతావారి పాలెం కు చెందిన వాకా గోవర్ధన ఆధ్వర్యంలో శ్రీరామ రామ సబ్తాక్షరి పటంతో నగరోత్సవం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాన్ని కాగిత ఆంజనేయులు, జ్యోతి,కుందేటి రమేష్.. లక్ష్మి, కొన్నిపాటి నారాయ ణరావు..మోహన రత్నం, మద్దుల గోవిందరాజులు, లక్ష్మీ కుమారి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రామనామ క్షేత్రం అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు,కాగిత ఆంజనేయులు,వంగర చలమయ్య సిద్ధాంతి తదితరులు పర్యవేక్షించారు.

## సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి: పిడి



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ లక్ష్యాలను సాధించడం లో వెనకబడిన సిబ్బంది తమ పనితీరు మెరుగు పరుచుకోవాలని డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు లో శుక్రవారం అద్దంకి నియోజకవర్గం పరిధిలోని 5 మండలాల సిబ్బంది తో ప్రాజెక్టు అమలు చేస్తున్న పథకాలు అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిబ్బంది పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రాజెక్టు అమలు చేస్తున్న అన్నీ పథకాలు గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. అన్నీ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేర్చేలా చూడాల్సిన బాధ్యత సిబ్బంది పై ఉందన్నారు. లక్ పతి దీదీ గురించి, పీ ఎం ఎఫ్ ఎం ఈ, పీ ఎం ఈ జీ పీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నతి రుణాలు అమలు గురించి వివరించారు. ఏ పీ డి నీల కంఠరెడ్డి ముందుగా ప్రాజెక్టు అమలు చేస్తున్న అన్నీ పథకాలు అమలు. సిబ్బంది పనితీరు, వారి విధులు, బాధ్యత ల గురించి తెలిపారు. సభ్యులు చెల్లించే ఆర్థిక లావాదేవీలు పట్ల క్రమశిక్షణ ఉండేలా మహిళలు పొందే అన్ని రకాల రుణాలు, తిరిగి చెల్లింపు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. ఐదు మండలాల ఏ పి ఎం లు, ఐదు మండలాల సీసీ లు అకౌంటె ంట్ లు, గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఏలూరి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: జగన్ హయాంలో సాగిన అరాచక, రాక్షస పాలనకు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, రైతుల ఆస్తుల హక్కులను సైతం తనవేనన్నట్టు జగన్ వ్యవహరించారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. యద్దనపూడి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, తాసిల్దార్ రవి కుమార్, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, సర్పంచ్ రేణుకా బాలకోటయ్య, జెడ్పీటీసీ లక్ష్మి నారాయణమ్మ, నాయకులు నల్లపునేని రంగయ్య, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.




## పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

రాచర్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తురిమెళ్లకు తురిమెళ్ల ఉపాధ్యాయ బృందం వారి ఆర్థిక సహకారంతో 25 వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను పాఠశాల అవసరాల నిమిత్తం ప్రధానోపాధ్యాయులు, రాచర్ల మండలం విద్యాశాఖాధికారి యస్‌కె మొయినుద్దీన్‌కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత విలువైన వస్తువు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్, తురిమెళ్ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## రాయల్ స్కూలులో సంక్రాంతి సంబరాలు

మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక రాయల్ పయనీర్స్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఎంతో జరిగాయి. రంగవల్లులు, పిండివంటలు, గంగిరెద్దు ఆటలు, హరిదాసు పాటలు, పందెపు కోళ్ల పోటీలు, పందెపు పోటేళ్ల పోటీలు, జోడెద్దు బండి, రచ్చబండ మరీ ముఖ్యంగా రకరకాల స్టాల్స్ తో ఒక పండుగ లాంటి తిరునాళ్ల వాతావరణం నెలకొంది. విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులకు రకరకాల పోటీలు నిర్వహించారు. సంస్థ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ పేరం రవీంద్రబాబు మాట్లాడుతూ మార్టూరు విద్యారంగ చరిత్రలో రాయల్ పయనీర్స్ ప్రత్యేకంగా తల్లితండ్రులు ఆశయాలకు అనుగుణంగా రూపొందించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో పేరం స్వప్న, ఇంచార్జి కూ డారి మధుబాబు, ప్రధానోపాధ్యాయులు డివి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పంచాయతీకి చెత్త సేకరణ వాహనం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంటింటా తిరిగి చెత్త సేకరించేందుకు కర్లపాలెం పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు ఇచ్చిన ఎలక్ట్రానిక్ ఆటోను పంచాయతీ కి ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ,పంచాయతీ ఇంచార్జి పద్మావతి, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థుల భవిష్యత్.. 100 రోజుల విద్యా ఆపరేషన్

**ఉత్తీర్ణత శాతం పెంచే దిశగా వసతిగృహాల్లో ప్రత్యేక కార్యాచరణ - పర్యవేక్షణ, క్రమశిక్షణతో ఫలితాల సాధన - డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్ చర్యలకు ప్రశంసల వెల్లువ**

ఇక మాటలు కాదు.. మార్కులు మాట్లాడాలి! సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహాల్లో పాస్ శాతం పెంపే ఏకైక లక్ష్యంగా ప్రారంభించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ పరీక్షల ఫలితాల దిశగా దూసుకెళ్తోంది. చదువులో నిర్లక్ష్యానికి చోటులేకుండా ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ, కఠిన క్రమశిక్షణతో ముందుకు సాగుతున్న డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మానాయక్ చర్యలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వెనుకబడిన వర్గాల విద్యార్థులకు బంగారు భవిష్యత్తు చూపాలనే సంకల్పంతో పరీక్షల్లో విద్యార్థులు పాస్ అయ్యేలా కఠిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, ప్రోత్సాహక చర్యలతో ముందుకెళుతూ తీసుకుంటున్న చర్యలు అభినందనీయంగా మారాయి.



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని బాలుర వసతి గృహాల్లో గతంలో కనిపించిన విద్యా వెనుకబాటును పూర్తిగా తుడిచి పెట్టాలన్న సంకల్పంతో లక్ష్మానాయక్ 'రిజల్ట్ ఫస్ట్' విధానాన్ని అమలు చేస్తున్నారు. 100 రోజుల లక్ష్య కాలపట్టికతో ప్రతి విద్యార్థి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్న స్పష్టమైన ఆదేశాలతో ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోంది. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర వసతి గృహాల్లో విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక చదువు గంటలు, సబ్జెక్ట్ వారీగా శిక్షణ, సందేహ నివృత్తి తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల చదువులో లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు ఉపాధ్యాయులు, వార్డెన్లతో సమన్వయంగా కార్యాచరణ రూపొందించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి పరీక్షల భయం పోగొట్టే విధంగా మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మా నాయక్ స్వయంగా వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడటం, వారి సమస్యలను తెలుసుకోవడం, ఉపాధ్యాయులకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం ఈ కార్యక్రమానికి బలం చేకూరుస్తోంది. నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి రోజు పురోగతిని సమీక్షిస్తూ క్రమశిక్షణతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.



సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని బాలుర వసతిగృహాల్లో గతంలో కనిపించిన విద్యా వెనుకబాటును అధిగమించాలనే సంకల్పంతో లక్ష్మానాయక్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విధానాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల చదువులో నిర్లక్ష్యం లేకుండా ఉండేలా 100 రోజుల ప్రణాళికను రూపొందించి, ప్రతి రోజు చదువు గంటలు, పరీక్షల ప్రిపరేషన్, సబ్జెక్ట్ వారీ ఫోకస్ అమలు చేస్తున్నారు. ప్రతి వసతి గృహంలో విద్యార్థుల హాజరు, చదువు పురోగతిని వార్డెన్లు, ఉపాధ్యాయుల ద్వారా రోజువారీగా సమీక్షిస్తున్నారు. బలహీన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధ, అదనపు క్లాసులు ఏర్పాటు ఈ కార్యక్రమానికి ప్రధాన బలంగా మారింది. వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, విద్యార్థులతో నేరుగా మాట్లాడటం, వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. చదువులో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై హెచ్చరికలు, పనితీరు చూపించే వారిపై ప్రశంసలు ప్రకటిస్తూ క్రమశిక్షణను పెంచుతున్నారు. పాస్ శాతం గణనీయంగా పెరుగుతుందన్న నమ్మకం అధికారుల్లోనే కాదు, తల్లిదండ్రుల్లోనూ పెరుగుతోంది. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, ఫీల్డ్‌లోకి దిగి ఫలితాలు సాధించే దిశగా డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మానాయక్ నాయకత్వంలో పాస్ శాతం పెంపు లక్ష్యం ఇప్పుడు నినాదంగా కాదు, నిజమైన మార్పుగా కనిపిస్తోంది. చదువుతోనే భవిష్యత్ నిర్మాణమన్న సత్యాన్ని నిలబెడుతూ, వసతి గృహాల నుంచి వెలువడుతున్న ఈ విజయం ప్రభుత్వానికి విశ్వసనీయతను, విద్యార్థులకు ఆశను ఇస్తోంది.







రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్‌శాఖ మాత్యులు,
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి
జన్మదిన
శుభాకాంక్షలతో...
పి. రాజేష్
డి.ఇ.ఇ. - ఆర్ & బి
రోడ్లు & భవనాల శాఖ
రేపల్లె, బాపట్ల జిల్లా.
ఎ. విద్యాసాగర్
ఎ.ఇ.ఇ. - రేపల్లె, ఆర్ & బి.


HAPPY BIRTHDAY
నీతి, నిజాయితీకి నిలువెత్తు రూపం..
నిస్వార్థ ప్రజాసేవకు ప్రతి రూపం
మన రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్‌శాఖ మాత్యులు,
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలతో...
మీ.. పంతాని సాయికుమార్
నియోజకవర్గ బి.సి. సెల్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్


2010 ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ
సహకార పరపతి సంఘం లిమిటెడ్
ఇసుకపల్లి, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా, ఫోన్ : 08648 - 223312
GR.No.1
కనగాల వెంకటేశ్వరరావు (బాపయ్య)
చైర్‌పర్సన్
నవ శకానికి నాంది పలికిన నాయకుడు..
నవతరానికి నడకనేర్పిన హ్యాట్రిక్ హీరో
రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్‌శాఖ మాత్యులు,
గౌ॥ శ్రీ అనగాని సత్యప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
శీలం వీర్లంక వరప్రసాద్
పర్సన్
వుయ్యూరు శివ నాగేశ్వరరావు
పర్సన్
పి. నాగజ్యోతి
సి.ఇ.ఓ
పి. శ్రీకాంత్
స్టాఫ్ అసిస్టెంట్


రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మాత్యులు
గౌ॥శ్రీ॥ అనగాని సత్య ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
చెరుకుపల్లి మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్


మా ఊరు మహారాజు కి
జన్మదిన శుభాకాంక్షలు
కార్యవర్గ సభ్యులు:-
బైసాని భగవాన్
గుగ్గిలం కృష్ణ భగవాన్
గొల్లపూడి రంగారావు
కొత్తమాసు వెంకట రమణ కుమార్
వేముల రమేష్
గొల్లపూడి సత్యనారాయణ
గంగిశెట్టి వెంకటేశ్వరావు
గొల్లపూడి శివనాగేంద్రం
బైసాని హరి
వేముల ఆదినారాయణ
గుగ్గిలం రాంబాబు
అధ్యక్షులు
కొత్తమాసు సాంబశివరావు
శ్రీ వాసవి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ - చెరుకుపల్లి







# అందరి సహకారంతో రోల్ మోడల్‌గా అద్దంకి

- ఒక్క రోజులోనే రూ.17 కోట్లతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- బల్లికురవలో జడ్పీ విద్యార్థులకు 248 సైకిళ్ల పంపిణీ
- బల్లికురవ పర్యటనలో మంత్రులు గొట్టిపాటి, బీసీ జనార్ధన్‌రెడ్డి

బల్లికురవ మేజర్ న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర మంత్రులందరి సహకారంతో అద్దంకి నియోజకవర్గాన్ని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో సహచర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు.సుమారు రూ.17 కోట్ల విలులైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలను, శంకుస్థాపనలు ఇరువురు మంత్రులు చేశారు. ముందుగా రూ.4కోట్లతో నిర్మించనున్న సంతమాగులూరు - అద్దంకి రోడ్డుకు మంత్రులు భూమి పూజ చేశారు.అనంతరం రూ.2 కోట్లతో ఏబీసీ కాలువపై నిర్మించిన హైలెవల్ కెనాల్‌ను మంత్రులు ప్రారంభించారు. రూ.50 లక్షలతో నిర్మించిన గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రజలకు అంకితం చేశారు.ఆ తరువాత రూ.1.64 కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల వసతి గృహాలను ఇరువురు మంత్రులు ప్రారంభించారు.కొత్తపాలెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ. 8.80 కోట్లతో నిర్మించబోయే పెదజాగర్లమూడి,పూరిమెట్ల రోడ్డుకు కూడా మంత్రులు శంకుస్థాపన చేశారు. బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలో 248మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి, బీసీ జనార్ధన్ రెడ్డిలు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. అందరి మంత్రుల అండదండలతో కోట్లాది రూపాయిల అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ ద్వారా అద్దంకి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

**కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌ను అభినందించిన మంత్రి జనార్ధన్ రెడ్డి**

బల్లికురువ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు.కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి 248 సైకిళ్లను పంపిణీ చేయడానికి ముందుకొచ్చిన కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ లోకేష్ విశేష శ్రద్ధ చూపుతున్నారని,ప్రతి స్కూలును అభివృద్ధి చేసి ప్రతి విద్యార్థిని గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవింద రావు మండల అధ్యక్షుడు ధూళిపాళ్ల హనుమంత రావు గొట్టిపాటి లక్ష్మయ్య పాటు కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.


## జెండా మహోత్సవంలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ నాగూర్ మీరావలి షరీఫ్ ద్వితీయ గంధం, జండా మహోత్సవం కార్యక్రమంలో శుక్రవారం ఉదయం పాల్గొని స్వామి వారికి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్ దంపతులు ప్రత్యేక పూజలు చేసే స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు గొంది రమణారెడ్డి, నాగంబోట్లవారిపాలెం సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బయ్య, బీసీ సెల్ సీనియర్ నాయకులు పిన్నికి రమేష్ బాబు, సీనియర్ నాయకులు మానం రమేష్‌బాబు, ఆర్.వెంకట్రావు, కైపు రామ కోటిరెడ్డి, షేక్ కాలేశావలి, గొల్లపూడి వేణుబాబు, యువనాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి, కుమ్మిత వెంకట రెడ్డి, వెలుగు సుబ్బారావు, సానే సురేష్, సాగర్, కళ్యాణ్ చక్రవర్తి, సిహెచ్ డానీ,పుట్టా నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కే.రామ లక్ష్మయ్య, షేక్ ఇస్మాయిల్, షేక్ సైదా, కైపు నాగార్జున రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు వీడ్కోలు

### డిప్యూటీ ఎంపిడివోకు ఘన సన్మానం



కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.రమేష్ రెడ్డికి వీడ్కోలు సభను కంభం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పదోన్నతితో నెల్లూరు జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే, కొమరోలు మండలంలో విధులు నిర్వహించిన దేవరశెట్టి బ్రహ్మయ్య పదోన్నతితో కంభం డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకూ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కంభం ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం చిరు ఇరువురు అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంభం మండలం ఎంపీడీవో టి.వీరభద్రాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు తమ విధి నిర్వహణలో ప్రజల కోసం అందించిన సేవలను గుర్తు చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి వారి సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.



## వాహనచోదులకు సిఐ, ఎస్సై అవగాహన

రాచర్ల, మేజర్‌న్యూస్: స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రామకోటయ్య, రాచర్ల సబ్ ఇన్స్పెక్టర్ పి.కోటేశ్వరరావు రాచర్ల మండలం చెర్లోపల్లె క్రాస్ రోడ్డు దగ్గర వాహన చోదకులతో కలసి వాహన దారులకి, ప్రజలకి హెల్మెట్ ప్రాముఖ్యత గురించి, రోడ్డు మీద ప్రయాణించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకి అవగాహన కల్పించటం జరిగింది.

## చోళవీడు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

రాచర్ల, మేజర్‌న్యూస్: చోళవీడులోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులచే సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ముత్తుముల




అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ను ఏర్పాటు చేశారు, ఇందులో భాగంగా అర్ధవీడు మండల ప్రజలు వారి సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యేకి విన్నవించుకోవడం జరిగింది. కొన్ని సమస్యలు అధికారుల సమక్షంలో వెంటనే పరిష్కారం చేశారు. మరికొన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశంతో మీ గ్రామానికి వచమూ అని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో ముందు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వీరితోపాటు అర్ధవీడు మండల పార్టీ అధ్యక్షడు బండ్లమూడి ఆంజనేయులు, మాజీ యంపిటిసి పలుగుల్ల పురుషోత్తం రెడ్డి, మాజీ యంపిపి చేరెడ్డి కాశి రెడ్డి, కొణతశీ రంగారెడ్డి, లంకా రమణ, మారెడ్డి రంగారెడ్డి, షేక్ రెహమాన్, మొదాలా సుధాకర్, సూరే కిట్టయ్య, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరం గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మీ భూమి - మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ' కార్యక్రమంలో పాల్గొని అర్హత కలిగిన భూ యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో స్థానంలో ఇక 'ప్రభుత్వ రాజముద్ర'. గతంలో ప్రచారం కోసం వృధా చేసిన రూ.700కోట్ల ప్రజాధనానికి చెక్ పెడుతూ, "జగన్ ఫోటో అవుట్ - రాజముద్ర ఇను ఏపీ ప్రభుత్వం కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు గ్రామ సర్పంచ్ తాటి కొండ రేణుక.మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మండల వైస్‌ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు గొంది రమణారెడ్డి, నాగంబోట్లవారి పాలెం సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బయ్య, బీసీ సెల్ సీనియర్ నాయకులు పిన్నికి రమేష్ బాబు, సీనియర్ నాయకులు మానం రమేష్ బాబు, ఆర్.వెంకట్రావు, కైపు రామకోటిరెడ్డి, షేక్ కాలేశావలి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సాయి బాలాజీ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సూర్యప్రతినిధి, మార్కాపురం: మార్కాపురం జిల్లా తర్లుపాడు రోడ్డు సాయి బాలాజీ స్కూల్‌లో సంక్రాంతి సంబరాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. సంబరాల్లో భాగంగా చిన్నారులు పలు వేష దారులతో అందర్నీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంబరాలు భాగంగా విద్యార్థులు ముగ్గులు కూడా వేశారు. అనంతరం జరిగిన సభలో సంక్రాంతి సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.


## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 10వ తేది శనివారం 33/11కేవీ సబ్‌స్టేషన్ విద్యుత్ లైన్‌లు మరమత్తులు దృష్ట్యా ఉదయము 10గం// నుండి మధ్యాహ్నాం 2గంటల వరకు చీమకుర్తి పట్టణంలోని గృహ, వ్యాపార, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, విద్యుత్‌శాఖ, చీమకుర్తి,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం 10 జనవరి 2026



# అభివృద్ధికి ఆద్యులు మంత్రి అనగాని







- ఏడాదిన్నరలో రూ.800 కోట్ల అభివృద్ధి పనులు
- అభివృద్ధిపై నియోజకవర్గ ప్రజల ప్రశంసలు







రేపల్లె, మేజర్‌న్యూస్: అనగాని అంటే అభివృద్ధి...నియోజకవర్గ ప్రజలకు ఆయన ఒక భరోసా. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తన ప్రధాన కర్తవ్యం అని భావించి అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఆద్యుడు. వరుసగా మూడుసార్లు రేపల్లె నియోజకవర్గం శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజలు మన్ననలు పొందారు. 2014 ఎన్నికల్లో తొలి సారి శాసనసభ్యునిగా ఎన్నికై అప్పటివరకు నియోజకవర్గానికి ఎవ్వరూ చేయని అభివృద్ధిని పరిచయం చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించి ప్రతిపక్షంలో నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి చేశారు. 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించి రెవెన్యూ మంత్రిగా సేవలందిస్తున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నేటి వరకు సుమారు రూ.800 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధికి బాటలు వేశారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులుగా భావించి, పాలనలో పారదర్శకత, సంక్షేమంలో న్యాయబద్ధత, ప్రజలతో చక్కటి మమకారం కలిగి ఉండటం మంత్రి అనగాని సత్య ప్రసాద్ నాయకత్వ లక్షణాలుగా నిలుస్తున్నాయి. మంత్రిగా ఏడాది కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని పరిశీలిస్తే నియోజకవర్గంలో రెండు వేల ఐదు వందల మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.13 కోట్ల రూపాయల పంపిణీ చేశారు. ఎస్ సి బాలికల హాస్టల్ ఆధునికీకరణకు రూ.50 లక్షలు, బీసీ బాలుర హాస్టల్ ఆధునికీకరణకు 10 లక్షలు నిధులు కేటాయించారు. రూ కోటి 45 లక్షల ఎంపీ నిధులతో సిసి రహదారులు, కమ్యూనిటి హాల్స్ నిర్మాణ పనులు ప్రారంభించారు. 86 కోట్ల రూపాయలతో ప్రధాన రహదారులను ఆధునికరిస్తున్నారు 30 లక్షల రూపాయలతో విభిన్న ప్రతిభావంతులకు నూతన భవనాన్ని నిర్మాణం చేపడుతున్నారు. పల్లె పండుగ కింద నియోజకవర్గంలో సుమారు రూ.70 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణ పనులు జరుగుచుండగా, రూ.9 కోట్ల రూపాయలతో 450 గోకులం షెడ్లు నిర్మించారు. గ్రామాలలో ఇంటింటికి రక్షిత తాగునీరు అందించేందుకు రూ.50 కోట్ల రూపాయలతో జలజీవన్ మిషన్ పనులను చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రూ .85 కోట్ల రూపాయలతో దిండి అక్వా పార్క్ నిర్మాణానికి నిధులు కేటాయించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల రైతులకు భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ ఆక్విడేట్ రూ.10 కోట్ల 75 లక్షల రూపాయలతో పనులు జరుగుచున్నవి. పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి రూ 4 కోట్లు నిధులు, రూ.3 కోట్ల 50 లక్షలతో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనులు చేపట్టారు. సంక్షేమానికి సంబంధించి రూ.14.60 కోట్లతో 7,304 మంది మత్స్యకారులకు భరోసా అందజేశారు. రూ 130.60 కోట్ల రూపాయలు 592 మంది డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు చేశారు. నియోజకవర్గంలో 42,696 మందికి ప్రతి నెల రూ.18 కోట్ల 65లక్షల రూపాయలు సామాజిక పింఛన్లు అందిస్తున్నారు ఇంటి నిర్మాణానికి సంబంధించి 2000 మందికి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద రూ.3,13,46,837 రూపాయలు వారి అకౌంట్ల నందు జమ చేశారు. నియోజకవర్గంలో పేదల సంక్షేమంతో పాటు రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి ప్రాజెక్టులు, మెరుగైన విద్య, వైద్య సేవలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. రైతులకు విత్తన కేంద్రాలు, యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ హబ్‌లు వంటి అనేక కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చక్కని ప్రణాళికలతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అభివృద్ధి పథంలో ఆయన వేసిన అడుగులు రాబోయే కాలంలో నియోజకవర్గ చరిత్రలో మైలురాయిలుగా నిలుస్తాయని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇది నా ఒక్కరి విజయం కాదు ప్రజల సహకారంతో సాధించిన విజయం. నా కుటుంబ సభ్యులైన నియోజకవర్గ ప్రజల విశ్వాసం. సాహసం దీని వెనక ఉంది. అభివృద్ధి తాలూకు ప్రయాణం కొనసాగుతుంది. ప్రజలు బాగుండాలి అన్నదే నా ఆశయం.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.



## అమృతలూరులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అమృతలూరు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసన సభ్యుడు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ అర్జీలు,ఫిర్యాదులను స్వీకరించిన ఆనంద బాబు,వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన దిశానిర్దేశాలు ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా,పారదర్శకంగా పరిష్కరించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వేమూరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, అమృతలూరు మండలానికి చెందిన కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,గ్రామ మరియు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైవెండ్‌లో రంగవల్లుల పోటీలు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: సంక్రాంతి శోభను ప్రతి ఒక్కరు తెలుసుకునే ందుకు హైవెండ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లు లకు ముగ్గుల పోటీలతోపాటు పలు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామని డైరెక్టర్ పెదమల్లు చాంధిని అన్నారు. హైవెండ్ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో గురువారం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, బ్రిక్ గేమ్స్,మార్బుల్ స్పూన్ ఆటల పోటీలను నిర్వహించారు. చిన్నారుల తల్లులు పోటీలు పడి సంక్రాంతి శోభ ఉట్టిపడేవిధంగా ముగ్గులను పలురంగులతో తీర్చి దిద్దారు. పోటీలలో ప్రథమస్థానాన్ని డి.కొండలమ్మ, ద్వితీయ స్థానాన్ని ఎ. సాయిచందన, తృతీయ స్థానాన్ని వెంకట నాగపల్లవి, చతుర్ధ స్థానాన్ని కె. ఝూన్సీరాణి, పంచమ స్థానాన్ని ఈవూరి అన్నపూర్ణలు కైవశం చేసుకున్నారు. వీరికే కాకుండా పోటీలలో పాల్గొన్న 70మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులను హైవెండ్ హైస్కూల్ యజమాన్యం అందజేశా రు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ పోటీలను చిన్నారుల తల్లులు, ప్రజలు వీక్షించి ఆనంద పరవశం చెందారు. కార్యక్రమాలను చైర్మన్ ఉదయచంద్రరావు, డైరెక్టర్లు వెంకటజ్యోతి, చాందిని, సాయిమహేంద్రబాబు, అంజనేయప్రసాద్ లు పర్యవేక్షించారు.

## షూటింగ్ బాల్ పోటీలకు కెప్టెన్ అనురాధ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు చెందిన పి అనురాధ రెడ్డి ఆంధ్రప్రదేశ్ సీనియర్ బాలికల షూటింగ్ బాల్ జట్టు కెప్టెన్గా ఎంపికైనట్లు జిల్లా కార్యదర్శి సిహెచ్ నిర్మల తెలిపారు. ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగబోయే 44వ జాతీయస్థాయి సీనియర్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకి ఎంపికైనట్లు తెలిపారు. గత డిసెంబర్ నెల 25 26 నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో బాపట్ల జట్టు తరుపున పాల్గొని జట్టు విజేతగా నిలవడానికి కీలక పాత్ర పోషించింది. పోటీల వ్యక్తిగత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్ర జట్టు కెప్టెన్గా వ్యవహరించడం పట్ల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ రామకృష్ణారెడ్డి సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## అద్దంకిలో అభివృద్ధి జోరు

- రూ.3 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు విడుదల
- మంత్రి గొట్టిపాటి ప్రత్యేక చొరవతో 30 అభివృద్ధి పనులకు మోక్షం

అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణ ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారి ప్రత్యేక కృషితో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ నుండి అద్దంకి మున్సిపాలిటీకి రూ. 300 లక్షల (రూ. 3 కోట్లు) ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో పట్టణంలోని 1, 2, 3, 4, 5, 7, 8, 9, 10, 13, 14, 16, 17, 18, 19, 20 వార్డుల పరిధిలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.



## వికలాంగులకు భరోసాగా కూటమి ప్రభుత్వం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు వికలాంగుల మనోవేదన చూసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సహకారంతో ముఖ్యమంత్రిని కలవడం జరిగింది. ఆయన మానవత్వంతో స్పందించి వికలాంగులకు నాలుగు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను విడుదల చేశారు. ఆ చెక్కులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మండలంలోని మాధవరం గ్రామంలో శుక్రవారం స్వయంగా వారి నివాసంనకు వెళ్లి అందజేశారు. ఆ వికలాంగుల కళ్ళల్లో వారి కుటుంబాలలో వెలుగులు చూసామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు గొంది రమణారెడ్డి, నాగంబొట్లవారి పాలెం సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బయ్య, గొల్లపూడి వేణుబాబు, సీనియర్ నాయకులు రమేష్, బడే, వేణు, రమేష్, వెంకట్రావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## క్రీడలు, క్రీడాకారులకు సీఎం చంద్రబాబు పెద్దపీట





దర్శి, మేజర్‌న్యూస్: యువత చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించి శారీరకంగా మానసికంగా ఎదగాలని, క్రీడలు క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో గొట్టిపాటి నారపు శెట్టిక్రికెట్ టోర్నమెంట్ నుదర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ని ఆమె ప్రారంభించారు. టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు క్రికెట్ ఆడి అభిమానులను క్రీడాకారులను ఉత్సాహపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడలను క్రీడాకారులకు ప్రోత్సహిస్తున్నారని ఆమె అన్నారు. పండుగల ద్వారా సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డాక్టర్ లక్ష్మి అన్నారు. డాక్టర్ లక్ష్మి దంపతులు, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎస్ఐ మురళి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు వార్డు కౌన్సిలర్ ఇత్తడి సునీత- దినకర్, పసుపులేటి శేషమ్మ-దత్తత్రేయ, ఐటీడీపీ మండలం అధ్యక్షులు పత్తిపాటి అంజి, ఎలుగొండారెడ్డి, యువత, కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.


రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మాత్యులు
గౌ॥శ్రీ॥ అనగాని సత్య ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
చేబ్రోలు వేణుగోపాల్
చేబ్రోలు బంగారు సాయి ప్రశాంత్
(బన్ను)
కోకో కోలా డిస్ట్రిబ్యూటర్ చెరుకుపల్లి & పొన్నూరు
శ్రీ విజయదుర్గా ఫ్యామిలీ రెస్టారెంట్ & బార్, తాడేపల్లి


రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మాత్యులు
గౌ॥శ్రీ॥ అనగాని సత్య ప్రసాద్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ రామ్ గౌడ్ యూత్ – అనగాని యువసేన – చెరుకుపల్లి

# మొదటి విడతగా 24 గ్రామాలు: ఉప ఎండిఓ రామకృష్ణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్వామిత్వ పథకం కింద మొదటి విడతగా 24 గ్రామాల పంచాయతీలకు గాను ఆసోది వారి పాలెం, మలుప్రోలు వారి పాలెం లలో సెక్షన్ 9(2) మేరకు ఫారం 17 ద్వారా నిర్ధారించబడిన ఇండ్ల కొలతల పై అభ్యంతరములు తెలిపేందుకు శుక్రవారం గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుచున్న ఈ పథకం ద్వారా ప్రజలందరూ మీ మీ ఇళ్లకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంటి డాక్యుమెంట్లు ఆధార్ కార్డు ఇంటి పన్ను రశీదు పాస్పోర్ట్ ఫోటోలు గ్రామపంచాయతీ వారికి అందజేసి ఇంటి యజమానులు సమక్షంలో కొలతల నిర్ధారించి యాజమాన్యపు హక్కు పత్రం పొందుటకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. ప్రతి ఇంటి యజమాని హద్దుల విషయంలో ఆమోద పత్రం మీద అంగీకారం తెలిపిన తరువాతనే హక్కు పత్రం ఇవ్వడం జరుగుతుందని, దీనిపై ఎటువంటి అపోహలకి తావులేదని తెలియజేయడమైనది మిగిలిన గ్రామపంచాయతీలో కూడా ఇదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారి జారీ చేయబడు షెడ్యూల్ మేరకుగ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా, ఇంటి యజమాని హక్కు పత్రం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి సరిహద్దు వివాదాలు ఉండబోవని ప్రభుత్వ పథకాలలో, బ్యాంకు లోన్ కొరకు ఈ ధ్రువీకరణ పత్రం ఇంటి యజమానులకు ఉపయోగకరమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు కరిముల్లా చంద్ర సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన కల్పించాలి

కొల్లూరు , మేజర్‌న్యూస్: బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని దోనేపూడి సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. శుక్రవారం కిష్కిందపాలెం అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలలపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఫజరున్నిసా మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు జరిగితే అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అధికారులు ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం జీవో నెంబర్ 31 39 తో ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. బాల్య వివాహాలు జరగటానికి కారణాలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కిశోరి బాలికలకు యుక్త వయసు వచ్చేవరకు వివాహాలు జరపరాదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీ రాజ్యం, రత్నకుమారి, విమలమ్మ, తల్లులు పాల్గొన్నారు.



## 53వ ప్రభుత్వ ఎస్ఎం జూనియర్ కాలేజీ వార్షికోత్సవం

బాపట్ల , మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల 53వ వార్షికోత్సవ సందర్భంగా కళాశాల నందు ఘనంగా వేడుకలను కాలేజీ ప్రిన్సిపాల్ అయినటువంటి జి దుర్గాప్రసాద్, అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది సమక్షంలో సంస్కృతి కార్యక్రమాలు, విద్యార్థులను నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించబడినవి వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా కాలేజీ డెవలప్మెంట్ సభ్యులు టిజే సాయిబాబు ఎస్ఎం డిగ్రీ కళా కాలేజీ ప్రిన్సిపాల్ అయినటువంటి జి నాగమణి ఎస్ఎం ప్రభుత్వ బాలిక హై స్కూల్ హెచ్ఎం కె శివపార్వతి పాల్గొన్నారు ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అంద జేశారు అనం తరం కాలేజీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా శాలువాలు కప్పి జ్ఞాపికలను బహుకరిం చారు.



## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి: ఏపిఎం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అన్నారు.మండల విద్యావనరుల కేంద్రంలోని మీటింగ్ హాలో మండల సమాఖ్య కోశాధికారి కట్టా జ్యోతి అధ్యక్షతన భట్టిప్రోలు మండలసమాఖ్య కార్యనిర్వాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండలం పరిధిలో ఉన్న 40 గ్రామసంఘాలలో ప్రతినెలా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలన్నారు.సమావేశాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని,ఆసక్తి మరియు అర్హత ఉన్నవారికి బ్యాంక్ వారు మరియు ప్రాజెక్ట్ ద్వారా ఇచ్చే వివిధ రకాల ఋణాలు ప్రతి కుటుంబానికి ఇప్పించి సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ఈక్రమంలో మండలానికి 500 మందికి పాడిగేదెలు,200 మందికి పెరటి కోళ్లు, ఇప్పించాలన్నారు.అలాగే ఈరోజు దోవా ఝాన్సీ రాణి అధ్యక్షతన ఈ పీ ఓ,బి ఓ డి సమావేశం నిర్వహించి చిన్న సన్నకారు మరియు కౌలు రైతులకు(ఎఫ్ పి జి.గ్రూపులలో ఉన్న మహిళలకు)రుణాల రూపంలో వ్యవసాయ అనుబంధ వస్తువులు లేదా పరికరాలు ఇప్పించి వారికి తోడ్పాటును అందించాలన్నారు. ఈసమావేశం సందర్భంగా ఏపీ సీ యన్ ఎఫ్,సి అర్ పి ల.ద్వారా సమావేశం దగ్గర ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటుచేపించి రసాయనేతర ఎరువుల ద్వారా పండించిన నాణ్యమైన పంటలను మహిళలకు అందుబాటులో ఉంచటం జరిగింది. (రాగిపిండి,నాటు కందిపప్పు,మినప ప ప్పు,పెసరపప్పు,శనగ నూనె,తేనె,బాదం పప్పు,కిస్మిస్ లు మరియు అన్నీ రకాల కషాయాలు,ఘన జీవామృతం,ఆకు కూరలు,కూరగాయల స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు,ఎఫ్ పి ఓ,బి ఓ డి సబ్యులు సి సి లు,యానిమేటర్లు,అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘ సహాయకులకు ఒకరోజు శిక్షణ






ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల వెలుగు కార్యాలయం ఆవరణలో చిన్నగంజాం మరియు మార్టూరు గ్రామ సంఘ సహాయకులకు "మన డబ్బులు మన లెక్కలు" కు సంబంధించి శిక్షణ కార్యక్రమము జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరిన ప్రతి సభ్యురాలు తన యొక్క పొదుపు, అప్పులు మరియు తన సంఘంలోని అందరి సభ్యుల వివరాలను కూడా తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని వివరించారు. తన జీవనోపాదులు ఏమైనా ఉత్పత్తులు ఉన్నట్లయితే వాటిని కూడా నమోదు చేసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. సంఘంలో ఏదైనా సమస్య ఉన్నా కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే సౌకర్యం ఉన్నదని వివరించారు. గ్రామ సంఘం అసిస్టెంట్లు తప్పనిసరిగా తన పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రూపుల యొక్క ఆర్థిక లావాదేవీలను ప్రతినెల వారి యొక్క పుస్తకంలో నమోదు చేయుట మరియు మొబైల్ బుక్ కీపింగ్ యాప్ నందు నిక్షిప్తం చేయాలని సూచించారు. మన డబ్బులు మన లెక్కలు యాప్ ని గ్రామస్థాయిలో ప్రతి సభ్యురాలికి చేరవేసే విధంగా ఈనారీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనారీ లు ప్రతి సంఘంలోని సభ్యురాలు వద్దకు వెళ్లి వారికి ఈ యాప్ ని ఫోనులో పనిచేసే విధంగా చేసి, ఉపయోగించడం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మార్టూరు ఏపిఎం బి.సురేంద్ర, రెండు మండలాల సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## 11న బాలికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థినుల సమ్మేళనం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు నల్లమోతు రామానుజమ్మ అండ్ వెంకట సుబ్బారావు బాలికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థినుల సమ్మేళనం ఆదివారం ఉదయం 9 గంటలకు పాఠశాల ఆవరణలో జరుగుతుందని ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మేళనానికి పూర్వ విద్యార్థినులంతా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారని ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హాజరై జయప్రదం చేయాలన్నారు.



## ఆదర్శ విద్యార్థుల విజ్ఞానయాత్ర

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఆదర్శ హై స్కూల్ లో చదువుతున్న 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులను చిలకలూరిపేట లోని చైతన్య లిటిల్ చాంప్స్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన రోబోటిక్ లీగ్ సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శించారు. అందులో భాగంగా రోబోటిక్ టెక్నాలజీ అంశంపై వివిధ రకాల నమూనాలను పరిశీలించారు. వ్యవసాయానికి, గృహ ఉపయోగాలకు మరియు వివిధ విభాగాలకు సంబంధించిన విషయాల గురించి తెలుసుకున్నారు. సోలార్ టెక్నాలజీ మరియు సెన్సార్ టెక్నాలజీ అంశాలపై ప్రదర్శించిన నమూనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా కొత్త విషయాలు పరిచయం చేస్తూ విద్యార్థులు తమ జీవితంలో ఒక ప్రణాళిక ద్వారా వెళ్లాలని పాఠశాల రెస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ తెలిపారు.



## శక్తి యాప్‌పై అవగాహన: సిఐ రమణయ్య

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం గంగవరం శ్రీ వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకొల్లు సి.ఐ వై.వి రమణయ్య మాట్లాడుతూ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యాప్ ఉపయోగ పడుతుందన్నారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని సి.ఐ హామీ ఇచ్చారు. సెల్ ఫోన్ చూడడం వలన జరిగే నష్టాలను గురించి చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ.హరి బాబు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కే.సుబ్బారావు, ఇంకొల్లు ఎస్సై సురేష్, ప్రధానోపాధ్యాయిని ఎన్.సుమలత, పి. ఇ. టి పి. శేషమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్షతగాత్రుడికి స్నేహితుల చేయూత

బాపట్ల మేజర్‌న్యూస్: కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఏర్పాటు చేసింది ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అని ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కాలుకు దెబ్బ తగిలి పెద్ద గాయంగా మారి వైద్యశాలలో చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాపట్ల మండలం వైయస్సార్ నగర్ కు చెందిన మర్రి ముసలారెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివకుమార్ మాట్లాడుతూ ఇబ్బందులలో ఉన్న పేదవారిని ఆదుకోవడం కోసం స్నేహితులందరం కలిసికట్టుగా సమస్త ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటున్నామన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని రానున్న రోజులలో మరింతగా సేవలు పెంచి కష్టాల్లో ఉన్న పేదలకు ఫ్రెండ్స్ సహాయ సహకారాలతో సేవలు చేస్తామని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాలశెట్టి నాగరాజు,మచ్చ కృష్ణారెడ్డి,చినిమిల్లి వెంకట్,కొత్త మల్లికార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థినీలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగం, జూనియర్ విభాగం లో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగ ప్రసూన, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పదవ వార్డు కౌన్సిలర్ కొమ్మలపాటి సుధీర్, అద్దంకి మండల ప్రెసిడెంట్ పేరం సుధాకర్ రెడ్డి, సుంకర శ్రీదేవి, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కొత్తపేట రోడ్డు పనులను పూర్తి చేయాలి: షేక్ జిలాని

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మసీదు రోడ్డు నుంచి కొత్తపేట వెళ్లే రోడ్డులో మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. శుక్రవారం అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ చీరాల-కొత్తపేట రహదారిలో ఉన్న మనిషిలోతు గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం ఓదులు పడుతున్నారని ఆరోపించారు. ఈ ప్రధాన రహదారిలో కళాశాలలు,వైద్యశాలలు అధికంగా ఉండటంతో పాటు బైపాస్ రోడ్డుకి వెళ్లే ప్రధాన మార్గం అవటంతో విపరీతమైన ట్రాఫిక్ పెరిగి పోయిందన్నారు. ఇక గుంతలు ఉండటంతో నరకయాతన తప్పటం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సత్తార్, బుడే, కరీముల్లా, నాయుడు, రవి పాల్గొన్నారు.



## అంగన్వాడీ భవనంలో సంక్రాంతి సంబరాలు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం మండలంలోని కూచినపూడి గ్రామంలోని అంగన్వాడి భవనంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ అనసూయ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య పాల్గొన్నారు. వారి సమక్షంలో సచివాలయ సిబ్బంది ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. మరియు భోగి పళ్ళు, భోగి మంటలు, పిండి వంటలు ఏర్పాటు చేసే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరత్నం, స్వరూప, బిపిసి స్వప్న, అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, నాగలక్ష్మి, సుమలత, పాల్గొన్నారు.



## మంత్రి అనగాని పుట్టినరోజు సందర్భంగా వీధిలైట్లు పంపిణీ

రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదినోత్సవాన్ని పుష్కరించుకొని ఆయన సోదరులు అనగానే శివప్రసాద్ సహకారంతో కౌన్సిలర్లు షేక్ జమీర్ డొక్కు బుజ్జి ఇలా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వీధి వ్యాపారులకు విద్యుత్ కాంతి రైతులను ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు డొక్కు గోపి, ఆలా దిలీప్, మాతంగి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఇండియా ఎంపవర్మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దాగి ఉన్న కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించడం మరియు వారిని భారతీయ సంస్కృతి వైపు నడిపించడం కోసం ఏర్పాటు చేయబడిందని పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులు సినీ జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, నాటికలు,



ముగ్గుల పోటీలు మరియు కొలాటం వంటి సాంస్కృతిక అంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. ఐ ఈ ఈ ఆర్ డి అధ్యక్షుడు బత్తుల కిరణ్ చంద్ మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. ఐ ఈ ఈ ఆర్ డి అధ్యక్షుడు బత్తుల కిరణ్ చంద్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ సంస్థ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమం ముగింపులో పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మరియు ఐ ఈ ఈ ఆర్ డి అధ్యక్షుడు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిఎంరావు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాల వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ప్రార్థనతో కార్యక్రమాలు ప్రారంభించారు. తొలుత పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించుటకు జిల్లా పరిషత్ కార్యాలయం వారు రూపొందించి విద్య జ్యోతి పుస్తకాలను స్థానిక జడ్పిటిసి తిరువీధుల ఉదయ్ భాస్కరి,ఎంఈఓ దేవరాజ్ విద్యార్థులకు అందించారు. తదనంతరం బాలికలకు ముగ్గుల పోటీలు బాలలకు గాలిపటాలను ఎగురవేసే పోటీని ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు తూనుగుంట్ల సుధారాణి,భట్టిప్రోలు వనిత కుబేర వాసవి క్లబ్ అధ్యక్షులు పెనుగొండ నాగరాజు కుమారి నిర్వహించారు. గాలిపటాల పోటీలకు టిఎంఆర్ రావు ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పాఠశాలలో భోగిమంటలు గొబ్బెమ్మల వేడుక, బొమ్మల కొలువు,సాంస్కృతిక కార్యక్రమాల్లో మన సంస్కృతిని విద్యార్థులకు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎస్ వెంకట రమణ,పాఠశాల డైరెక్టర్ సీతారత్నం, ఎస్ఎంసి చైర్ పర్సన్ ఏ సుగుణ కుమారి,ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు అతిథులచే బహుమతి ప్రధానం గావించారు.



## టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం టీడీపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఫోర్ సిబ్బంది కూటమి నాయకులు ప్రజల వద్ద నుండి వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 140 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం & ఇంటి స్థలాల కోసం 70, 50 పింఛన్లు , 20పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ావీజ చైర్మన్ కౌతువరపు జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత , పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణ జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్,కూటమి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



బాపట్ల మేజర్‌న్యూస్: డా. ఎన్‌టీఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, బాపట్లలో శుక్రవారం సమాచార హక్కు చట్టం (RTI Act) పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సంస్థాగత మార్గదర్శకాలకు అనుగుణంగా, కళాశాల ఐడీపీ హాల్, ప్రథమ సంవత్సరం తరగతి గదుల్లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అసోసియేట్ డీన్ డా. డి. డి. స్మిత్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ, విద్యాసంస్థలలో పారదర్శకతను నెలకొల్పడంలో RTI చట్టం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, విద్యార్థులు, సిబ్బంది ఈ చట్టంలోని నిబంధనలను అవగాహన చేసుకొని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. తదుపరి సాంకేతిక సమావేశాల్లో సమాచార హక్కు చట్టం2005కు సంబంధించిన లక్ష్యాలు, ముఖ్య నిబంధనలు, సంబంధిత గెజిట్ నోటిఫికేషన్లు మరియు తాజా మార్పులపై విస్తృతంగా వివరించారు. RTI దరఖాస్తు దాఖలు చేసే విధానం, ఫీజులు, సమయ పరిమితులు, అలాగే సమాచారాన్ని అందించని సందర్భంలో అప్పీల్ చేసుకునే విధానాలపై పాల్గొన్న వారికి స్పష్టత కల్పించారు. ఈ సమావేశాలను అసిస్టెంట్ ప్రొఫెసర్, అకడమిక్ మ్యాటర్స్ అధికారి (రూవీ) డా. ఏ. అశోక్ కుమార్ నిర్వహిస్తూ, ప్రాయోగిక ఉదాహరణల ద్వారా అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమం ప్రశ్నోత్తరాలతో చర్చాత్మకంగా సాగింది. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు, అలాగే బోధన, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన కుమారస్వామి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని బలుసులపాలెం గ్రామంలో శీలం ఏడుకొండలు కు సంబంధించిన పూరి ఇల్లు గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పంటించారని బాధితుడు తెలిపాడు. బాధితుడు ఏడుకొండలు చెప్పిన వివరాలు ప్రకారం గొర్రెలు అమ్ముకుని రెండు లక్షల రూపాయలు ఇనుప బీరువాలో పెట్టామన్నారు. పొలానికి సంబంధించిన పాస్ పుస్తకాలు బీరువాలో ఉన్నాయి మొత్తం అగ్రికి ఆహుతాయాన్ని ఆయన వాపోయారు. సుమారు ఐదు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని ఆయన తెలిపారు. వీరి కుటుంబాన్ని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పి. కుమార్ స్వామి, స్థానిక తెదేపా నాయకుడు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు పరామర్శించి ఈ సంఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అన్ని విధాల ఆదుకుంటామని ఆయనకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట సనక శ్రీనివాసరావు, మత్తి శ్రీనివాసరావు, కంచి సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## కారంచేడులో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామం లోని చెంచు రామయ్య కాలనీ నందు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారిందని స్థానిక ప్రజలు అంటున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ విద్యుత్ స్తంభానికి పిచ్చి మొక్కలు, తీగలు ఏపుగా అల్లుకున్నాయి. ప్రజలు, కాలనీవాసులు ఈ మార్గం గుండానే పయనిస్తూ ఉంటారని మొక్కలకు విద్యుత్ సరఫరా అయ్యి ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో భయంగా ఉందని స్థానికులు అన్నారు. ఎటువంటి ప్రమాణాలు సంభవించక ముందే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



అద్దంకి, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా తిరుమలలో జరిగే పూజా కార్యక్రమాలు అన్నీ కూడా ప్రతి గ్రామంలో తన భక్తులైనటువంటి శ్రీవారి సేవకులు చేత ధార్మిక కార్యక్రమాలు జరిపించే విధంగా టిటిడి ఈ ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దాస సాహిత్య ప్రాజెక్టు కోఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా అద్దంకిలోని కాకాని పాలెం శ్రీ రంగనా యక స్వామి దేవస్థానం వద్ద గత నాలుగు రోజుల నుంచి శ్రీమాన్ నారాయణ బాలసుబ్రమణ్యం చే ఈ ధనుర్మాస కార్యక్రమంలో ఉపన్యాస కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నాలుగో రోజు అయినటువంటి శుక్రవారం అద్దంకి పట్టణంలో గల మహిళలందరిచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు శ్రీరంగనాయక స్వామి వారి దేవస్థానం అర్చకులు బాగవాతుల కొండమాచా ర్యులు చే పూజా కార్యక్రమాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగినాయి. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన శ్రీ లక్ష్మీదేవి రూపులు కంకణాలు పసుపు, కుంకుమ, అక్షింతలు, అలాగే పుస్తక ప్రసాదాన్ని భజన మండలి అధ్యక్షులు అయినటువంటి గోరంట్ల కోటేశ్వరమ్మ, మురకొండ విజయమ్మలకు అందజేసి వారిచే పూజలో పాల్గొన్న మహిళలందరికీ పంచారు. చెన్నుపల్లి నాగేశ్వర రావు మాట్లా ఓడుతూ ఇటువంటి పూజ కార్యక్ర మాలు వలన ప్రతి గ్రామంలో ఐక్యత భావం భక్తి భావం పెరుగుతాయనీ, అలాగే పూజలో పాల్గొనడం వలన అది వారి కుటుంబ సభ్యులకి కాకుండా గ్రామంలో ఉన్నటువంటి అందరికీ అలాగే గ్రామాభివృద్ధి కూడా ఆ భగవంతుడు ఆశీస్సులు ఉంటాయని తెలియ జేసినారు, అలాగే జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ అయినటువంటి రానోతుల రామకృష్ణ మాట్లా డుతూ ఉమ్మడి జిల్లాల్లో తిరుమల తిరుపతి దేవ స్థానం వారి పూజా కార్యక్రమాలు జరిపించుకో వాలనుకుంటే ఏ కార్యక్రమంలో అయినా కూడా స్వామివారి కార్యక్ర మాలను ఉచితంగానే జరిపి స్తామని ఎవరైనా పాల్గొనాలంటే మమ్మల్ని సంప్రదిస్తే కార్యక్రమాలు జరిపిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో గిరి జాల వరలక్ష్మి, మురకొండ విజయలక్ష్మి, గోరంట్ల కోటేశ్వరమ్మ, మానికొండ నాగేశ్వరావు, మాదాల దానయ్య, పెద్ది శెట్టి వెం కటాద్రి, పుట్టా వీరాంజనేయులు, రామిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.



## విద్య జ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ

నిజాంపట్నం , మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు విద్య జ్యోతి స్టడీ మెటీరియల్ సద్వినియోగపర్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్య జ్యోతి (ఆల్ ఇన్ వన్) స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విద్య జ్యోతి స్టడీ పుస్తకాలను ఉమ్మడి గుంటూరు జిల్లా చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెనీ క్రిస్టినా పుస్తకాలు అవిష్కరించడం జరిగిందన్నారు. విద్యాజ్యోతి పుస్తకం విడుదలతో గుంటూరు జిల్లాలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఈ పుస్తకం ముద్రణకు రూ 64 లక్షలు కేటాయించారని ఆయన తెలిపారు. ఈ మెటీరియల్ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించడమే కాక క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీమన్నారాయణ, టిడిపి నిజాంపట్నం టౌన్ అధ్యక్షుడు ఖాదర్ బాబు, నర్రా సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో కార్పోరేట్ ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ జడ్పీటీసీ మరుప్రోలు శివారెడ్డి అన్నారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఫోకస్ నేత్ర వైద్యులు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు 22 ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి సుమారు 400 మందికి శుక్లాల ఆపరేషన్లు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర కోశాధికారి హరిబాబు రెడ్డి,ప్రసాదురెడ్డి, మందపాటి పరమానందకుమార్,శివా రెడ్డి,శ్రీనివాసరెడ్డి, దొంతిరెడ్డి ఏడుకొండల రెడ్డి,సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ జయంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతి కార్యక్రమాన్ని ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని రాజీవ్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరి రామయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత బ్యాంకు ఉద్యోగి తాళ్లూరి బాబురావు, చారిత్రక పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ 1831లో జన్మించిన ఫాతిమా షేక్ 1849లో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులను మహిళలకు చదువు చెబుతున్నారనే నెపంతో గ్రామం నుండి వెలివేయగా వారికి ఆశ్రయం కల్పించి తమ ఇంటిలో మహిళా పాఠశాలను ఏర్పాటు చేసి అదే పాఠశాలలో విద్య నేర్చుకొని ఆమె ఉపాధ్యాయురాలుగా మారి ఎంతోమంది మహిళలకు విద్యను అందించి పూలే దంపతులతో కలిసి 52 పాఠశాలలను స్థాపించి భారతదేశ మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయురాలుగా నిలిచారని నేటి మహిళా లోకానికి ఆమె ఎంతో ఆదర్శప్రాయురాలని కొనియాడారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాళ్లను ఐక్యవేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, మహమ్మదీయ మదర్సా పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ హుస్సేన్, కొమ్మలపాటి బుజ్జిబాబు, సయ్యద్ ఖాసిం, విద్యా కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వరరావు నాలుగో వర్ధంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ ఉద్యమ సారథి కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా ఏపిటియఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గుంటూరు ఏసీ కాలేజ్ అసెంబ్లీ హాల్ నందు జనవరి 11న జరుగుతుందని, ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఏపిటియఫ్ రాష్ట్ర నాయకులు చెన్నుపాటి మంజుల, కే భానుమూర్తి, పిపాండురంగ వరప్రసాదరావు మాజీ శాసన మండల సభ్యులు పాకలపాటి రఘువర్మ, రైతు కూలీ సంఘం అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ హాజరవుతారని ఈ సందర్భంగా జరుగు విద్యాసదస్సులో సమాచార హక్కు కమిషన్ పూర్వ జాతీయ కమిషనర్ మాడభూషి శ్రీధర్ జాతీయ విద్యా హక్కు చట్టం జాతీయ విద్యా విధానం అనే అంశంపై, విద్యారంగ ప్రైవేటీకరణ ఆర్థిక సమానతలు అనే అంశంపై ఆర్థిక రంగ విశ్లేషకులు డి పాపారావు ప్రసంగిస్తారని ఏపీటీఎఫ్ బాపట్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి సోషలిజం తెలిపారు. కావున జిల్లాలోని ఏపీటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అభిమా నులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతూ ఏపీటీఎఫ్ రేపల్లె జోనల్ కార్యాలయం నందు విద్యా సదస్సు కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం హరిప్రసాద్, దోవా రవి,తేలప్రోలు శ్రీనివాసరావు,జిపిఎస్వి ప్రసాద్ రావు,నాగళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రనగర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం రామచంద్ర నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ము గ్గుల పోటీల్లో, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రసూల్, చిన గంజం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు, సిఆర్పి లు సురేంద్ర, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.





## విద్యార్థులకు స్పేస్ సైన్స్‌పై అవగాహన

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం కలాం మురళి స్పేస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అబ్దుల్ కలాం తో కలిసి పనిచేసిన రిటైర్డ్ సైంటిస్ట్ అందే మురళి వరప్రసాద్, వడలి రాధాకృష్ణమూర్తి స్పేస్ సైన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానం పై అవగాహన ఉండాలని ఉపగ్రహాలు, తదితర అంశాలపై ఐపీఎఫ్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి పొట్టుదలతో తమ కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. ఎదగాలనే తపన ,ఆసక్తి, ఉన్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శక్తి యాప్ అవగాహన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో, చీరాల సబ్ డివిజన్ శక్తి టీమ్ మహిళా ఏఎస్సై టీ. శివకుమారి ఇడుపులపాడు విద్యా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్, ఆపద సమయంలో పోలీస్ సహాయం, గృహహింస నుండి రక్షణ, వంటి అంశాలను తెలియజేశారు. అలాగే శక్తి యాప్ గూగూ ఫీచర్ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నంబర్లు (181, 112, 1930) ఉపయోగించుకోవడం, పిల్లల అక్రమ రవాణా, డ్రగ్స్, చైన్ స్నాచింగ్, బెట్టింగ్, ఖజూని ఫైల్స్ సైబర్ నేరాలను అరికట్టే అంశాల ను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కొడవలివారిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ , దగ్గుబాడు ఎంపీపీ పాఠశాల నందు శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గులు, భోగి మంటలు, గంగిరెద్దు, హరిదాసు వేషాలతో విద్యార్థులు ఉత్సాహంగా సంబరాలలో పాల్గొన్నారు. ఎంఈఓ సత్యనారాయణ సంక్రాంతి పండుగ మన సాంస్కృతిని ప్రతిబింబించే పండుగ అని అన్నారు. కొడవలి వారి పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు మన సాంస్కృతి సంప్రదాయాలను చిహ్నాలని ప్రాచీన కళా వైభవాన్ని తెలుపుతూ సంక్రాంతి సంబరాలను పాఠశాల నందు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల హెచ్ఎం నాగమణి రమేష్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## 10న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జెపి చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో ఈ నెల 10వ తేదీన శనివారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య తెలిపారు. నూతన సంవత్సర ప్రారంభ రెండవ శనివారం కొత్త పాలకమండలి సభ్యుల సమక్షంలో స్వామివారి కల్యాణ కార్యక్రం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని కోరారు. స్వామివారి కళ్యాణంలో పాల్గొనే దంపతులు 1516 రూపాయలు కళ్యాణ కట్టడి చెల్లించి రసీదు పొందాలని అదేవిధంగా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఆర్యవైశ్య మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలుగా బిందుమాలిని



కనిగిరి, మేజర్‌న్యూస్: వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కనిగిరి మండల గౌరవ అధ్యక్షురాలుగా దేవకి బిందు మాలిని నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కనమర్ల పూడి లక్ష్మ మోహన్, మండల ప్రెసిడెంట్ మునగా ఉమా శివలక్ష్మ, సెక్రెటరీ తాళ్లూరి అరుణ, జాయింట్ సెక్రెటరీ గర్రె శిరీష, వైస్ ప్రెసిడెంట్ చెక్కా హేమలతలు శుక్రవారం నియామకపత్రం అందజేశారు. అనంతరం దేవకి బిందు మాలినిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లిటిల్‌స్టార్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని లిటిల్ స్టార్ హై స్కూలులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. లిటిల్‌స్టార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా వేషధారణలు, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. మన సంస్కృతి సాంప్రదాయం భవిష్యత్ తరాలకు చేరాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈశ్వర్‌రెడ్డికి కృష్ణ కిశోర్ ఘననివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం నల్లగట్ల గ్రామంలో ఉంటున్న ముక్కర ఈశ్వర్ రెడ్డి (65) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి వారి నివాసం వద్దకు వెల్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు రామసుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

## శ్రీతాగ్యరాజస్వామి ఆరాధన మహోత్సవం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో టీచర్ కాలనీ నందు అంగరంగ వైభవంగా జరుగుతున్న జరుగుతున్న శ్రీ తాగ్యరాజస్వామి జాతర మహోత్సవం లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డికి కాలనీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ తాగ్యరాజు స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ బెస్తవారిపేట మండలం ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని అర్చకులు ఆశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, బేస్తవారిపేట తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, టౌన్ పార్టీ అధ్యక్షులు దూదేకుల కాసిం పీరా, బేస్తవారిపేట వైస్ ప్రెసిడెంట్ మట్ట రమేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన సర్పంచులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు వేడుకల సందర్భంగా మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఏ.కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల నారాయణరాజు,అంబవరం సర్పంచ్ కొండూరు కొండయ్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యస్.యం షరీఫ్, సిబ్బంది, విద్యార్థులు సర్పంచులకు గ్రామస్థులకు స్వాగతం పలికారు.విద్యార్థులచే హరి దాసు వేషధారణ, ముగ్గుల పోటీలు,క్రికెట్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ఫిబ్రవరి 14వతేది బహుమతులు అందజేస్తామని హెచ్.యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముప్పాళ్ల శ్యామల నారాయణరాజు, కె.కొండయ్య, పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారిని కలిసిన యుటిఎఫ్ నాయకులు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలం యుటిఎఫ్ నూతన నాయకత్వం మండల విద్యాశాఖాధికారులు డివి సుబ్బారావు, యు.నారాయణ రెడ్డిలను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎం కోటయ్య, పట్నం నరసింహం మాట్లాడుతూ కార్యాలయ పని బయట వ్యక్తులకు కాకుండా కార్యాలయములోనే జరి గేటట్లు చూడాలని, సర్వీస్ రిజిస్టర్‌లో నమోదులు కార్యాలయ సిబ్బందితోనే పూర్తి చేయించాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు సెలవు పెట్టిన సందర్భంలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని, వేసవి సెలవులలో పదవ తరగతి పరీక్షల విధులకు మరియు ఎన్నికల విధులకు సంబంధించిన సంపాదిత సెలవులను వారి వారి సర్వేసు రిజిస్టర్లో నమోదు చేయాలని, ఉపాధ్యాయ సంఘాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, రాష్ట్ర కౌన్సిలర్ ఎం రాము, జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్‌రెడ్డి,కే కృష్ణమూర్తి,వి మాలకొండ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు షేక్ షరీఫ్, కోశాధికారికేవి బాలకృష్ణ, సాహా అధ్యక్షులు కే కృపారావు, జి స్వప్న, ముక్కు తిరుపతిరెడ్డి, మల్లికార్జున్, బి రుశేంద్ర, యు రమణయ్య, మూలే రమణారెడ్డి, పి.శ్రీనివాసులు కే హరికృష్ణ రెడ్డి, బి వెంకటస్వామి, టి రాజేష్, ఎస్ తిరుపతి, డి రాము, వి కల్పనా జ్యోతి, షేక్ షాహిద్, ఏం లక్ష్మనరసమ్మ, ఆర్ కాశయ్య పి తిరుపతయ్య, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, నీటిసరఫరాలో ప్రతినిత్యం పర్యవేక్షణ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రతిరోజూ పారిశుధ్యం, నీటి సరఫరా సిబ్బంది క్షత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు నిరంతరంగా అందించాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. శుక్రవారం కనిగిరి పురపాలక సంఘము పరిధిలోని బిసి కాలనీ, గార్లపేట రోడ్డు, తీగలగొంది తదితర ప్రాంతాల్లో పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ పారిశుధ్యం, విధ్యుత్, నీటి సరఫరాలో సమస్యలు సంబందిత సచివాలయాలలో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకుని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ నిర్వహణ వంటి మౌలిక వసతులపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. బి.సి కాలనీలో నివసించే ప్రాంతంలో కొన్నిచోట్ల రోడ్లు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని వర్షా కాలము నీరు నిలిచి నడక మార్గము కూడా ఉండదని కమీషనర్ దృష్టికి ప్రాంత ప్రజలు విన్నవించారు. తక్షణమే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని తెలిపారు. అనంతరం చాకిరాల సమీపంలో గల టిడ్కో గృహ సముదాయమును తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న పనులను సిబ్బంది ద్వారా తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఐ.ప్రసాద్, టిపిఓ సువర్ణ కుమార్, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, టిడ్కో సి.ఎల్.టి అర్షద్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడి మహోత్సవంలో కృష్ణకిశోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారణ 41 రోజులు పూర్తి చేసుకుని ఇరుముడి ధరించి శబరిమల యాత్రకి బయలుదేరుతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని 2వ వార్డు కౌన్సిలర్ బోనబోయిన చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బొర్రా రాఘవేంద్ర, గిద్దలూరు మద్దిలేటి తదితర స్వాములను కలిసి వారి పూజా, ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, రాచర్ల ఎంపీపీ రెడ్డి కాశి రెడ్డి, నల్లగుంట్ల ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్, బిల్లా రమేష్, పిడతల రవితేజ, దూదేకుల దస్తగిరి, మండ్ల శ్రీనివాసులు, బోయలపల్లి కిషోర్, జిల్లెల సంపత్ కుమార్ రెడ్డి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల వ్యర్థాలు తొలగించాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎస్. టి..గిరిజన హాస్టల్ దగ్గరలో స్థానికంగా ఉంటున్న కొందరు ప్రాంగణం ఎదురుగా పశువుల పాక ను పెట్టి అందులో గేదెలు, మేకలను పెంచుతున్నారు వాటి వ్యర్థాలను పక్కనే దిబ్బలుగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా హాస్టల్ ప్రహరీ గోడ చుట్టూ పశువ్యర్థాల దిబ్బలతో నిండి ఉన్నాయి వాటి వలన దోమల బెడద ఎక్కువగా ఉండటంతో హాస్టల్ లో ఉండే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చీమకుర్తి ఎస్.ఫ్.ఐ.,టీమ్ ఆ స్థానికులని పలుమార్లు కలిసి వాటిని తీయమని చెప్పిన వారిదగ్గర నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయింది.వాటిని వీలైనంత త్వరగా తీసేలా చెయ్యమని మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య కు జిల్లా ఎస్. ఎఫ్. ఐ.,జాయింట్ సెక్రటరీ జీ.దేవరాజు వినతిపత్రం అందజేసే పరిస్థితిని కమీషనర్ కి వివరించారు.

## బాల్య వివాహ రహిత భారతదేశం మనందరి బాధ్యత




కనిగిరి, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలను నిషేధించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి రూప శ్రీ నేతృత్వంలో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో మండల న్యాయ సేవాధికార సంస్థ గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు బాల్య వివాహల నిషేధంపై శిక్షణ శిబిరం నిర్వహించారు.కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్‌గఫార్ మాట్లాడుతూ బాల్య వివాహల నివారణ, బాల్య వివాహల నిషేధ చట్టం 2026 పై అవగాహన కలిగించారు. బాల్య వివాహాలు చేసుకునే వారికి ప్రభుత్వ పథకాలు ఎలాంటి వర్తించవని తెలిపారు. డాక్టర్ వెంకట ఫణి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనారోగ్య అనార్థాలను వివరించారు.బాలికల హక్కులను కాపాడడంలో సహాయపడాలని హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 100, 112, 15100 పై పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు అవగాహన కలిగించారు. అనంతరం బాల్య వివాహ రహిత మార్కాపురం జిల్లా సాధనలో కృషి చేస్తామని ఆశా కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ కొండలరావు, వెల్ఫేర్ సెక్రటరీ రామాంజినేయులు, పారా లీగల్ వాలంటీర్ నవకుమార్, అంగన్వాడీ టీచర్ శారద, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



బాపట్ల నగరంలో ప్రజల సౌకర్యార్థం పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ స్థల పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. బాపట్ల పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. పాత బస్టాండ్ వద్ద సర్వే నెంబర్ 636 లో గల 12.5 సెంట్లు ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఖాళీ స్థల ప్రాంతంను మ్యాప్ ద్వారా నగర సర్వేయర్ కలెక్టర్ కు వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఉండేదని, ఆ పెట్రోల్ బంక్ రోడ్డు విస్తీర్ణలో తీసివేయడమైనదని, పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఇచ్చిన స్థల లీజుకాల పరిమితి కూడా పూర్తి అయిందని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంది ,ంచి అన్ని పరిమితులు, అనుమతుల గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఆరా తీశారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి సంబంధించి ఆయా కంపెనీల నుండి అనుమతులు వచ్చాయని, పెట్రోల్ బంక్ కు స్థల కేటాయింపు కు అనుమతి కొరకు ప్రతిపాదనలు కలెక్టర్ కార్యాలయమునకు అందజేయడమైనదని, అనుమతి రావాల్సి ఉన్నదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు తెలిపారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు నిర్దేశించిన స్థలం, ఎన్సీబీ కళ్యాణ మండప ప్రాంతం, ఆ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన మ్యాప్ ను తయారుచేసి అందజేయవలసిందిగా ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల నగరంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, భవనాల వివరాల నివేదికను తయారుచేసి అందజేయాలని ఆయన బాపట్ల తహసిల్దార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో బాపట్ల తాహాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల నగర సర్వేయర్ మాధవి మరియు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల్య వివాహాల పై జరిగే అనర్థాల గురించి తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల తెలిపారు. శుక్రవారం చుండూరు అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై తల్లులకు సూపర్వైజర్ శకుంతల యు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో శకుంతల మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడానికి ఒకే కారణం నిరక్షరాస్యత అని సమాజం ఆవరించిన అభద్రత భావం ఆడపిల్లలకు శాపంగా మారిందన్నారు. ప్రజలలో అవగాహన పెంచి భయం పోగొట్టి మహిళలకు ఆడపిల్లల భద్రతకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వ చొరవ తీసుకుంటే తప్ప ఈ బాల్య వివాహాలు అడ్డుకోవడం కష్టంగా ఉందన్నారు. కార్యకర్తలు మహిళలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల పై అవగాహన సదస్సు లు నిర్వహించాలన్నారు. అంగన్వాడీ కార్య కర్తలు రాజ్య లక్ష్మి, భాగ్యమ్మ,శశికళ,మార్త కుమారి, రాజ్యల క్ష్మి,హెల్పర్లు నాగమణి,ఆశ కార్యకర్త శ్రీలక్ష్మి,తల్లులు పాల్గొన్నారు.



## మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

టంగుటూరు, మేజర్న్యూస్: పియం, కెవి రభి 2025-26 క్రింద మామిడి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు, విఏయం, జీవన ఎరువుల ప్రయోజనాలపై మండలంలోని జయ వరం రైతు సేవ కేంద్ర పరిధిలో 30 మంది రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో పిఎం ఆర్కే వివైడిపిఆర్ -2025-26 పథకంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం డిడిఏ ఎం.రజిని కుమారి పాల్గొని ఉద్యాన పంటలో విఏయం బయో ఫెర్టిలైజర్ ఉపయోగాలు గురించి తెలియజేశారు. కొత్తపట్నం ఉద్యానవన అధికారి ఎన్.తేజ మామిడి సాగులో ఓటు నుంచి కాయగూసే వరకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి, యుగంధర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, కాగుటూరి వారి పాలెం గ్రామ సహాయకులు మెహరున్నిసా బేగం, మామిడి రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాల విద్యే మా లక్ష్యం: పొగడదండ



వేటపాలెం, మేజర్న్యూస్: వేటపాలెం మండలంలోని రామన్నపేట పంచాయితీ సాయి నగర్లోని హరిజోన్ పబ్లిక్ స్కూల్లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పొగడదండ రవికుమార్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య గారి సతీమణి బాలకొండమ్మ హాజరవుతారని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించడంతో పాటు, విద్యార్థులు ఎగురవేసే గాలిపటాల సందడితో హరిజోన్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యకు పునాదులు వేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, పండుగల విశిష్టతలు, సంస్కృతి వంటి అంశాలపై అవగాహన కల్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలనే దృక్పథంతో పాఠశాల యాజమాన్యం పనిచేస్తోందన్నారు. ఐఐటీజేఈఈ, ఎన్ఈటీ ప్రోగ్రామ్లకు అనుగుణంగా ఫౌండేషన్ కోర్సులు, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ తరగతులు, కంప్యూటర్ శిక్షణతో పాటు ఆధునిక ల్యాబ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టులు హేయం



బాపట్ల, మేజర్న్యూస్: అక్రమ కేసులు, అరెస్టులు వెనక్కి తీసుకోవాలని, బాపట్ల టౌన్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్, వైయస్సార్ ఎస్ యు, వైయస్సార్ యూత్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, నిరుద్యోగ జేఏసీ,యువజన విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించారని అక్కసు తో విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై రౌడీషీట్, పిడి యాక్ట్ లు పెట్టడం దుర్మార్గమని వాటిని వెంటనే ఎత్తివేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్ యుగంధర్ శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరసన ధర్నా కార్యక్రమానికి వస్తున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలి బాబు అరెస్టు చేసి కర్లపాలెం పోలీస్ స్టేషన్ కి తరలించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు తో ఉద్యమాలను ఎవరు ఆపలేరు అని కూటమి ప్రభుత్వాని హెచ్చరించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: సిడిపిఓ




అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని అమృతలూరు ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం అమృతలూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించాలన్నారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులు గురువులు మాటలు వినాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహరహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని అన్నారు. బాల్య వివాహాలు యుక్త్ భారత్ కార్యక్రమం పై వంద రోజుల ప్రచార కార్యక్రమాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. వందరోజుల ప్రచార కార్యక్రమాలను బాల్య వివాహాల నిర్మూలనపై తల్లులకు అంగన్వాడి కార్యకర్తలు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ముందుగా గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు తల్లులతో కలిసి ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. నాంచారమ్మ విజయలక్ష్మి అమృతవాణి,తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 13న భట్టిప్రోలులో ముగ్గుల పోటీలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో స్థానిక కాపు సంఘం ఆధ్వర్యంలో 13వ తేదీ ముగ్గుల పోటీలు నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక హేమ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానం వీధిలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ముగ్గుల పోటీలు నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రథ మ బహుమతి రూ 3000లు,ద్వితీయ బహుమతి రూ 2000 లు,తృతీయ బహుమతిగా రూ1000 ల విలువ కలిగిన బహుమతులు ఇవ్వబడతాయ న్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందించబడతా యని వారు పేర్కొన్నారు. వివరాలకు మురుమళ్ళ సత్యనారాయణ 97 0161 09 01,సంకటి వెంకటరత్నం 7702450730 సంప్రదించాలని వారు కోరారు.

## మండలంలో విద్యుత్తుకు సరఫరాకు అంతరాయం



కొల్లూరు, మేజర్న్యూస్: కొల్లూరు మం డలం లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుం దని ఏఈఈ సాయి రామ కృష్ణ తెలిపారు. శుక్రవారం కొల్లూరులో ఏఈఈ మాట్లాడుతూ మెయింటెనెన్స్ వర్కు జరుగుతున్నందున రెండవ శనివారం ఉదయం 8 నుండి 2 రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తారన్నారు. రావికంపాడు, క్రాప, తాడిగిరిపాడు, బొద్దులురుపాడు, గొల్లపాలెం, జువ్వలపాలెం, కిష్కిందపాలెం, పోతార్లంక, తడికలపూడి, తిప్పలకట్ట, ఆముదాల లంక, తోకలవానిపాలెం, తురకపాలెంలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

చిన్నగంజాం, మేజర్న్యూస్: ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. లవన్న మరియు చిన్నగంజాం తాసిల్దార్ జె. ప్రభాకర్ రావు రైతులకు అందజేశారు. త్వరితగతిన రాజముద్ర కార్యక్రమాన్ని మండలంలో పూర్తి చేసి రైతులందరికి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలో అందరికి నూతన పాసుపుస్తకాలు పంపిణీ చేస్తామని ప్రభాకర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీఆర్వోలు నాగేశ్వరావు ,దానియేలు, పద్మ, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సర్వే వలన మేలు: డిప్యూటీ ఎంపిడివో

బాపట్ల, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే వలన పేదలకు ఎంతో మేలు జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో పల్నాడు శ్రీరాములు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో జరుగుతున్న ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇవ్వడం జరుగుతుందని స్వర్ణ గ్రామ ఉద్యోగులు సర్వేను వేగవంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని బాపట్ల మండలం స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపిడివో పల్నాటి శ్రీరాములు చెప్పారు. జమ్ముల పాలెం, నరసాయపాలెం స్వర్ణ గ్రామ సిబ్బంది తో శ్రీరాములు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సిబ్బంది తో కలిసి గ్రామస్థులకు కుటుంబ సర్వే ప్రయోజనాలు, మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపిడివో తో పాటు చెరువు జమ్ముల పాలెం, నరసాయపాలెం పంచాయతీ కార్యదర్శులు చిరంజీవి, దొరబాబు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎన్.టి.ఆర్ వ్యవసాయ కళాశాల హైడ్రోపోనిక్స్ సాగుపై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్. టి. ఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల నందు హైడ్రోపోనిక్స్ సాంకేతిక సాగు, పరికరాల వినియోగం పై శిక్షణ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్టిలేకుండా కేవలం నీటితో పంటలు పండించే విధానాలైన హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్ పరిజ్ఞానం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకి అనుగుణంగా పంటలు ఎలా పండించాలి, అధిక దిగుబడి పొందుతూ తక్కువ స్థలంలో ఎక్కువ పంట ఏ విధంగా పండించాలో వివరించారు. హైడ్రోపోనిక్స్ అనగా మట్టి లేకుండా పంటలను నీటిలో పండించే విధానం. హైడ్రోపోనిక్స్ అంటే 'హైడ్రో నీరు' 'పోనిక్స్ = పని'. నీటిలో మొక్కకి కావాల్సిన పోషకాలు కలిపి మొక్కల్ని పెంచడం అనే విప్లవాత్మక పద్ధతి ద్వారా తక్కువ నీటిని ఉపయోగించడం వలన మొక్కలు రెండింతలు వేగంగా పెరుగుతాయి. పోషక ద్రావణం నిరవధికంగా తిరగతూ మొక్క వేరు వ్యవస్థకి అందించబడుతుంది. అందువలన భూమి మరియు పర్యావరణాన్ని రక్షించవొచ్చు. హైడ్రోపోనిక్స్ సాగును నీడలో /బహిరంగముగా కూడా చేయవచ్చు. వ్యవసాయం చేయటం ద్వారా నీరు, ఎరువులు , పురుగు మందులు తక్కువగా వాడి పోషకాలు అధికంగా ఉండే ఆహారం మన ఇంటి ఆవరణం లోనే చిన్న హైడ్రోపోనిక్స్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి పెంచవచ్చు అని తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ లోనే ఎక్కడ లేని హైడ్రో చీ= వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మాత్రమే ఉన్న ఈ ఆధునిక టెక్నాలజీ గూర్చి రైతులు అందరు తెలుసుకొని లబ్ధిపొందాలని సూచించారు. Dr. G. రవి బాబు, హెడ్, నీరు, నేల విభాగం అధిపతి మాట్లాడుతూ హైడ్రోపోనిక్స్ లో అన్ని ఆకు కూరలు ఔషధ మొక్కలు , కూరగాయలకు ఉపయోగించవచ్చు. ఇంటి అవసరాల నుండి వాణిజ్య వ్యవసాయం వరకు, తక్కువ స్థలం, వనరులు, కృషితో ఏడాది పొడవునా పచ్చని, ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పండించడానికి హైడ్రోపోనిక్సు అనువైన మార్గమే. ఈ పద్ధతి ద్వారా ఇంటి బాల్కనీలో, పెరటి తోటలో, మిద్దె పైన, పాలీహౌస్ లో కూడా పంటలు పండించ వచ్చు అని తెలియచేసారు. అనంతరం ఐతీ. కే కృపావతి, అసోసియేట్ ప్రొఫెసర్ వివిధ రకాలైన హైడ్రోపోనిక్స్ పరికరాలు, పంటలు పండించే విధానం, హైడ్రోపోనిక్స్ లో అనువైన పంటలు, పాటించవలిసిన మెలకువల గూర్చి రైతు సోదరరులకి విపులం ప్రకటికల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐతీ. కే వి స్ రామి రెడ్డి , Dr. బి. శ్రీనివాసుల రెడ్డి, ఇతీ ఎం కారుణ్య, ఏవో పద్మ తులసి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బాపట్ల చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు హాజరైనారు .



## బాల్య వివాహాల నిర్మూలనకు నడుంకట్టాలి : సిడిపిఓ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ నడుంకట్టాలని ఇంకొల్లు సి.డి.పి.ఓ జి.సులోచనరాణి కోరారు. బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంకొల్లు ఎన్.ఆర్.అండ్.వి.ఎస్.ఆర్ బాలికోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం బాలికల రక్షణ కోసం 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం చేపట్టిందన్నారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను విద్యార్థినులకు వివరించారు. ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరి, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## వైసిపి నేత కత్తినేని తండ్రి వెంకటరెడ్డికి పలువురు నివాళులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్టలోని వైసీపీ నాయకులు కత్తినేని శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డికి శుక్రవారం పలువురు ఘన నివాళులు అర్పించారు. మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున ఫోన్లో వైసీపీ నేత కత్తినేని శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి గౌదుగు కాలేశా, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి పల్లెపాటి రామారావు, ఒంగోలు నగర పాలక సంస్థ పేర్నమిట్టలోని 41వ డివిజన్ కార్పొరేటర్ కత్తినేని మహాలక్ష్మమ్మ, విజయభాస్కర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కత్తినేని చెంచురామిరెడ్డి, వైసిపి నాయకులు షేక్ మస్తాన్ వలి, కరుకు సుబ్బారావు తదితరులు వెంకట రెడ్డికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, అంజి రెడ్డికి తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ముందస్తు సంక్రాంతి సంబరాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంతో కళకళలాడింది.విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు, ఆటలు, హరిదాసు పాటలు, పగటి వేషగాళ్ల ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండగ విశిష్టత, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ అక్బర్ సర్దార్ విద్యార్థులకు వివరించారు.రంగవల్లులు, భోగి మంటలు, చెరకు గడలతో అలంకరణ కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

## కర్లపాలెం హైస్కూలులో సంక్రాంతి సంబరాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం హైస్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ, రాజేష్, ప్రాన్సిస్, ఉదయ్ కుమార్,నక్కా సంతోష్ కుమార్,శ్రీనివాసరావు, భవాని దేవి,వీరజ్యోతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించిన కృష్ణకిశోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) రాష్ట్ర శాఖ రూపొందించిన పదో తరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్‌ను గిద్దలూరు నియోజక వర్గ శాసన సభ్యుల సోదరులు తెలుగుదేశం పార్టీ యువనాయకులు ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకి సులభతరంగా అర్థమయ్యేలా బుల్లెట్‌కి పాయింట్స్ పుస్తక రూపంలో తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఎస్‌టియు ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ కు ఆర్థికంగా సహకరించిన యు.వి. నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్టు వారికి అభినందనలు తెలిపారు. మార్కాపురం జిల్లా ఎస్‌టియు అధ్యక్షులు టి.కె.యస్ ప్రసాద్ మాట్లాడుతూ ట్రస్టు సహకారంతో దాదాపు 1,50,000లు విలువ గల 2150 ఎస్‌టియు ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను గిద్దలూరు నియోజక వర్గంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందించుటకు సహకరించిన ట్రస్టు అధినేతలకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ బాలగురవయ్య, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబులరెడ్డి, మార్కాపురం జిల్లా ఎస్‌టియు ఏపీ జిల్లా గౌరవ సలహాదారులు యస్‌వి రాఘవరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్లా రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, జిల్లా కార్యదర్శులు శివపురం రమేష్, ఆర్థిక కమిటి కార్యదర్శి రంగయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి జె.ఎమ్.శివ ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు విజయ్ రాజ్, శివ శంకర్, లక్ష్మరెడ్డి, రవిచంద్రా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కె.ప్రసాద్, జాన్సన్, పిడి రమేష్ పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంక్రాంతి సంబరాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు 2026 శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు నరసింహా రావు అధ్యక్షతన చిన్ననాటి స్నేహితులతో కలిసి పూర్వ విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరిపారు. అనంతరం చిన్ననాడు జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మన ఊరు మనబడి అభివృద్ధి చెందేందుకు తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ గుర్రం పెద్దిరాజు పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పేద విద్యార్థుల అభివృద్ధి చెందాలంటే దాతల సహకారం అవసరమని పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారాలు అందించాలని మన ఊరికి మన బడికి మంచి పేరు తెచ్చి పెట్టాలని అన్నారు. అలాగే ఆటపాటలతో పాటు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత చదువులు చదివేందుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలి హరికృష్ణ, కస్తాల బాలయ్య (బాలాజీ), ఎస్‌రామకృష్ణారెడ్డి, దుగ్గిలి మల్లికార్జున్, షేక్ యాసిన్ బాషా, భూమి రెడ్డి కృష్ణారెడ్డి, పి.హరిబాబు, డి.రామిరెడ్డి. గుని పూటి మురళీకృష్ణ, గుమ్మా రమణయ్య, సుంకిశాల కవిత, గంధం గీత, నాలి వెంకటేశ్వర్లు, కలికాయ నారాయణ, ఎర్రంరెడ్డి మల్లికార్జునరెడ్డి ఉప్పు కృష్ణయ్య, ఈదర వీరనారాయణ, కంది నారాయణరెడ్డి, తాతిరెడ్డి హరి నారాయణ రెడ్డి, బద్దెపూడి చిన్నయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రహదారుల విస్తరణకు మాస్టర్ ప్లాన్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పురపాలక సంఘానికి చెందిన భవిష్యత్తు బృహత్తర ప్రణాళిక పురపాలక సంఘం అధికారులు సిద్ధం చేసి పురపాలక సంఘం కార్యాలయశీ ,తహశీల్దారు కార్యాలయం,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము నందు ప్రదర్శించినట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ శుక్రవారము ఒక ప్రకటనలో తెలియజేశారు.కనిగిరి పట్టణ పరిధిలోని ప్రస్తుతము ఉన్న రోడ్లను వెడల్పు చేయుటలో భాగంగా బృహత్తర ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు .కనిగిరి పట్టణ పరిధి లోని కొత్త రోడ్లు 2041 సంవత్సరం వరకు పట్టణ అభివృద్ధిని గుర్తించి తగు చర్యలు నిమిత్తము ప్రతిపాదించినట్లు తెలిపారు. ప్రణాళికలో ఏదేని సందేహాలు, సలహాలు, అభ్యంతరాలు ఉన్న యెడల 30 పని దినములలోపు ఫిబ్రవరి 7వ తేది వరకు మున్సిపల్ కార్యాలయం పట్టణ ప్రణాళిక అధికారిని సంప్రదించి వివరములు తెలుసుకోవచ్చున్నారు. ఏదేని అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉన్న యెడల లిఖిత పూర్వకంగా పురపాలకసంఘం కార్యాలయం పట్టణ ప్రణాళికా విభాగం నందు అందజేయాలని కోరారు.



## ఘనంగా ఫాతిమా జయంతి వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: షేక్ ఫాతిమా జయంతి గిద్దలూరు బీసీ పెన్షనర్స్ ఎంప్లాయిస్ టీచర్స్ బీసీ సంఘాలు, ముస్లిం మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ యూనియన్ షేక్ ఫాతిమాబి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర వలి, ఎల్.సగీర్, ఉపాధ్యాయులు, మక్బూల్ బాషా, మహబూబ్ బాషా, బీసీ నాయకులు కంచర్ల కోటయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రంగనాయకులు గౌడ్, కార్యదర్శి స్వామి గుండమయ్య గౌడ్ కంచర్ల, షేక్ సపూర్ బాషా, డి హుసేన్, రసూల్ బాషా, దాదా వెల్డర్ అందరూ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### ఆయుర్వేద హాస్పిటల్ నూతన భవనానికి భూమి పూజ చేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి చంద్రబాబు పెద్దపీట వేశారని ప్రజల ఆరోగ్యాని కాపాడుతున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మ అన్నారు. మండలంలోని చందలూరు గ్రామంలో ఆయుష్ మాన్ – ఆయుర్వేద హాస్పిటల్‌కి నూతన భవనానికి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భూమి పూజ నిర్వహించారు. స్థానిక పోలీసులు పోలీస్ స్టేషన్లో పనిచేయుచున్న సిబ్బందికి డాక్టర్ లక్ష్మ బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టీడీపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ప్రభుత్వ వైధ్యాశాల డాక్టర్లు,ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, స్థల దాత చందలూరి కొండయ్య శెట్టి, సంఘసేవకులు జివి రత్నం, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగమేల్లేశ్వరరావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు శ్రీను, గ్రామ పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మార్కాపురం సబ్ జడ్జి కోర్డు ఏజిపిగా నాగేంద్రరాజు నియామకం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అడిషనల్ గవర్నమెంట్ ప్లిడర్ గా తర్లుపాడుకు చెందిన న్యాయవాది వనపర్తి నాగేంద్రరాజు నియకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వానికి సంబంధించిన సివిల్ కేసులలో న్యాయ సలహాలు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం తరుపున కోర్టులో వాదనలు వినిపించున్నారు. మూడేళ్ల పాటు ఈయనఆపదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్బంగా నాగేంద్ర రాజు మాట్లాడుతూ తన పదవిరాకకు సహకరించిన మార్కాపురంమీూా కందుల నారాయణరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్ధవంతశీగా నిర్వర్తిస్తాననీ నాగేంద్ర రాజు అన్నారు. ఈ సందర్బంగా నూతన ఏజిపికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.

## కాకతీయ సేవాసమాఖ్య సదస్సులో మాధవప్రసాద్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: శనివారం ఒంగోలులో జరిగిన ప్రకాశంజిల్లా కాకతీయ సేవాసమాఖ్య ఆత్మీయ సత్కారం క్యాలెండర్ ఆవిష్కరణలో మండలంలోని కోవిలంపాడు మిట్టపాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట,ముఖ్య అతిథులుగా హాజరైన భారతీయం గొట్టిపాటి సత్యవాణి అదేవిధంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సతీమణి దామచర్ల నాగసత్యలతను మర్యాదపూర్వకంగా కలిసిన మాధవప్రసాద్ సత్కరించి నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం సందర్శించాలని మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కాకతీయ కమ్మ అన్నదాన సత్రం నందు మహాశివరాత్రి సందర్భంగా వేలాదిమందికి భోజనవితరణ చేస్తున్నట్లు మహాశివరాత్రికి నారాయణస్వామి దేవస్థానం సందర్శించాలని గొట్టిపాటి సత్యవాణి, దామచర్ల నాగసత్యలతను మాధవప్రసాద్ కోరారు.

# అరామ్కో కంపెనీ సేవలు అభినందనీయం

### ప్రభుత్వ వైద్యశాలలో సొంత నిధులతో సోలార్ సిస్టం ఏర్పాటు – ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన కలెక్టర్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: సామాజిక బాధ్యతతో అరామ్కో కంపెని వారు సిఎస్ఆర్ కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టం సదుపాయం, వైద్యం తోట ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని జిల్లాకలెక్టర్ పి. రాజా బాబు అన్నారు. కొత్తపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ట్రైడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అరామ్కో కంపెనీ వారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను, వైద్యం తోటను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజా బాబు, అరామ్కో కంపెనీ, ట్రైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరామ్కో కంపెనీ వారు సిఎస్ఆర్ కింద జిల్లాలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈసోలార్ సిస్టంఏర్పాటు వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ముఖ్యంగా మెడిసిన్ స్టోరేజ్ యూనిట్‌కు సోలార్ సిస్టంను అనుసంధానం చేయడం వలన మందులు పాడుకాకుండా రోగులకు సకాలంలో వైద్య సేవలకు వినియోగించుటకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కేవలం లాభాపేక్ష కాకుండా సమాజానికి తనవంతు సాయం చేయాలన్న మంచి ఉద్దేశ్యంతో మంచి కార్యక్రమాలు చేస్తున్న అరామ్కో కంపెనీ, ట్రైడ్ స్వచ్ఛంద సంస్థ వారిని మరోసారి అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, అరామ్కో కంపెనీ ప్రతినిధులు సవ్యసాచి, రీతువర్మ, ట్రైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీధర్, మండల ప్రజాప్రతినిధులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి: కమిషనర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ పరిధిలో ట్రేడ్ లైసెన్సుల అమలుపై మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు అధ్యక్షతన మున్సిపల్ ఆఫీసులో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఇవి. రమణ బాబు మాట్లాడుతూ గిద్దలూరు పురపాలక సంఘంలో ట్రేడ్ లైసెన్సుల అంశానికి సంబంధించి నూతన మున్సిపల్ గజిట్ నెం. 231నుఅమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. గిద్దలూరు నగర పంచాయతీ నుంచి పురపాలక సంఘంగా మారిన నాటి నుంచి ఇప్పటి వరకు కేవలం దాదాపు 620 మంది మాత్రమే వివిధ రకాల వ్యాపారాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్సులు పొందారని, అందులో కూడా కొంతమంది లైసెన్స్ రుసుములు పూర్తిగా చెల్లించలేదని వివరించారు. ప్రస్తుతం పురపాలక సంఘ పరిధిలో దాదాపు రెండు వేలకుపైగా వివిధ రకాల వాణిజ్య, వర్తకవ్యాపారాలు కొనసాగుతున్నాయని, 2026 జనవరి నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్క దుకాణ యజమాని తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని వ్యాపారం నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే మున్సిపల్ నిబంధనల ప్రకారం కఠినచర్యలు, జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. పురపాలక సంఘ పరిధిలో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి దుకాణ యజమాని తమ బాధ్యతను గుర్తించి, తక్షణమే ట్రేడ్ లైసెన్సులు పొందాలని, రుసుములు సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని కమిషనర్ ఇవి రమణబాబు పత్రికా ముఖంగా వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు.

# టిఫిన్ చేసి వెళ్ళండి: విద్యార్థుల పట్ల వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ



దొనకొండ, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ దృష్ట్యా శనివారం నుంచి సంక్షమ హాస్టళ్లకు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులందరూ ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం సాయంత్రం నుంచే వెళ్లేందుకు సిద్ధపడిన విద్యార్థుల పట్ల దొనకొండలోని బాలుర సాంఘిక సంక్షమ హాస్టల్–1 వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడకూడదన్న ఆలోచనతో శుక్రవారం హాస్టల్ లోనే బస చేసి, శనివారం ఉదయం టిఫిన్ తిని వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా సాంఘిక సంక్షమ అధికారి ఎన్. లక్ష్మ నాయక్ శుక్రవారం రాత్రి ఈ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో విద్యార్థులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. విద్యార్థుల భద్రత, ప్రయాణ సౌకర్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిన హాస్టల్ వార్డెన్ జి. మంత్రు నాయక్‌ను లక్ష్మనాయక్ అభినందించారు. హాస్టల్‌లోని సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, పారిశుధ్యాన్ని ఆయన క్షణ్ణంగా పరిశీలించారు. వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం, చికెన్, భగారా రైస్‌ను ఆయన స్వయంగా విద్యార్థులతో కలిసి తిని రుచి చూసి, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ హాస్టల్‌లో పూర్తిస్థాయిలో 200 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులతో లక్ష్మ నాయక్ ప్రత్యేకంగా మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన '100 రోజుల ప్రత్యేక ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలని సిబ్బందికి ఆయన స్పష్టం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థులకు కాచి వడపోసినమంచినీటినే అందించాలని ఆదేశించారు.

# హెల్మెట్ ప్రయాణం సురక్షితం

### అవగాహన ర్యాలీని ప్రారంభించిన మేయర్ గంగాడ సుజాత





ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2026లో భాగంగా శుక్రవారం హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడుపుటపై మహిళలకు హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. వాహన ర్యాలీని నగర మేయర్ గంగాడ సుజాత, ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు. ఈ మహిళా హెల్మెట్ అవగాహన ద్విచక్ర వాహన ర్యాలీ చర్చి సెంటర్, కలెక్టర్ ఆఫీస్ సర్కిల్ నుండి 100 ద్విచక్ర వాహనంలతో అద్దంకి బస్టాండ్ మీదుగా కర్నూల్ రోడ్ జంక్షన్ కు చేరుకొని తిరిగి అద్దంకి బస్టాండ్ నుండి కొత్తపట్నం బస్టాండ్ వద్దకు వచ్చి హెల్మెట్ ధారణ మరియు రహదారి భద్రతా నియమాల మీద మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మ మహిళా ఉద్యోగస్తులు, ఎన్‌జిఓ మహిళా వింగ్ మహిళా ఉద్యోగులు, మాధవీలత డిస్ట్రిక్ట్ మహిళా ప్రెసిడెంట్, ద్విచక్ర వాహన డీలర్ మహిళా ఉద్యోగస్తులు, మోటార్ వాహన తనిఖీ అధికారులు కే.రామచంద్రరావు, ఎల్ సురేంద్ర ప్రసాద్ సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు ధర్మేంద్ర, కే జయప్రకాష్, బి. భాను ప్రకాష్, డి. జస్వంత్, ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు, హోంగార్డులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.





# రెవెన్యూ వ్యవస్థలో నూతన సంస్కరణలు

**11లోపు పట్టాదారు పాసు పుస్తకాలన్నీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలి**

**ప్రజలకు జవాబుదారీగా యంత్రాంగం ఉండాలి**

**ప్రకాశం, మార్కాపురం జిల్లాల అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ దిశా నిర్ధేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే రెవెన్యూ వ్యవస్థలో ప్రభుత్వం సంస్కరణలు తీసుకు వస్తున్నదని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. క్షేత్ర స్థాయి సేవల్లోనూ ఈదిశగా స్పష్టమైన మార్పు కనిపించా లని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఒంగోలు లోని కలెక్టరేట్లో నిర్వహించిన ప్రకాశం, మార్కా పురం జిల్లాల రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు సంబంధిత అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ వద్ద ఉన్న అధికారాలను డిఆర్‌ఓలకు, డివిజన్ లెవెల్ ఆఫీసర్ల వద్ద ఉన్న అధికారాలను తహసిల్దార్లకు ప్రభుత్వం బదలాయించిందన్నారు. ప్రజా ప్రయోజన కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయ ఫలాలు క్షత్రస్థాయిలో ప్రస్ఫుటంగా, నిష్పక్షపాతంగా కనిపించాలన్నారు. భూముల మ్యుటేషన్, ఆన్ లైన్, సర్వే వంటి విషయాల్లో ప్రతి మండల పనితీరును ఇకపై క్షణ్ణంగా సమీక్షస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించ డంతో పాటు ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్లను సమర్ధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇకపై ప్రతినెలా రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. ఈ కాన్ఫరెన్సో డిఆర్ఓ బి.చినఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఒంగోలు, అద్దంకి ఆర్డిఓ లక్ష్మిప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, మార్కాపురం ఇన్చార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకా లరావు, సబ్ రిజిస్ట్రారులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసి ల్దారులు, మండల సర్వేయర్లు, దేవదాయ శాఖ ఈవోలు పాల్గొన్నారు. అనంతరం మార్కా పురం జిల్లాకు ఇన్చార్జిలుగా ఉన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓలతోపాటు అద్దంకి ఇంచార్జ్ ఆర్డిఓ లక్ష్మ ప్రసన్న, కందుకూరు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ నాగిరెడ్డి, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డిలను ఈ సందర్భంగా ఏపీ రెవిన్యూ సర్వీసుల అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు.



## స్వదేశీ ఆహార ఉత్పత్తుల కార్యాలయాన్ని ప్రారంభించిన శిద్ధా సూర్యప్రకాష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని గానుగుపాలెం పాత శ్రీరామ థియేటర్ ప్రాంతంలో గల కాంప్లెక్సో నూతనంగా ఏర్పాటుచేసిన స్వదేశీ ఆర్గానిక్ ఆర్‌సిఎం ఫుడ్ ప్రొడక్ట్స్, టాటా ఇన్సూరెన్స్, హెల్త్‌పాలసీ కార్యాలయాన్ని వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధ సూర్యప్రకాష్ ప్రొడక్ట్స్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రొడక్ట్స్ వాడుతూ ప్రతి ఒక్కరూ హెల్త్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి అని తెలియజేశారు అలాగే స్వదేశీ ఫుడ్ ప్రొడక్ట్స్ కార్యాలయాన్ని స్థాపించిన వాసవి క్లబ్ డిస్టిక్ జాయింట్ సెక్రటరీ అయినా పొత్తూరి శ్రీదేవి, హరికిషన్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న రోజులలో ఆరోగ్యానికి మంచి ఆహారం ముఖ్యం మనం తీసుకునే ఆహారం మందుల రూపంలో ఉండకూడదు మన ఆహారమే మందులుగా పని చేయాలని అటువంటి ప్రొడక్ట్స్ ఆర్సీఎం ప్రొడక్ట్స్ అని తెలియజేశారు. అలాగే కుటుంబ ఆరోగ్యం, ఆర్థిక భద్రత కోసం ప్రతి ఒక్కరికి హెల్త్ పాలసీ అవసరమని అందుకు టాటా హెల్త్ పాలసీ, భీమ చక్కగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు చేవూరి నవీన్ కుమార్, రమ్య దీపిక, దర్శక రామ్, స్వామి సత్యం, బొమ్మిశెట్టి కిషోర్ కుమార్, గుర్రం రంగనాథ్, చలువాది బాలసుబ్రమణ్యం, కనుమరలపూడి వాసవి, చలువాది సత్యనారాయణ, మహేష్, సాయి సతీష్, అన్నంరాజా, తదితరులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో 'పొలంబడి'



తర్లుపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని తర్లుపాడు గ్రామంలో పప్పుసెనగ రైతులకు మండల వ్యవసాయ అధికారి ఇండిగ్యాప్, పొలంబడి నిర్వహించారు. ఇంటర్నల్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా ఏఈఓ దేవేంద్ర గౌడ్‌తో పాటు వాూూ సావిత్రి పప్పు సెనగ సాగు చేసిన రైతుల పొలాలను పరిశీలించారు. ఇండి గాప్, పొలంబడిలో ఉన్న రైతులందరూ వారి ఫార్మర్, డైరీలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని సూచించారు. పొలంబడి రైతులు వారు పంటను సాగుచేసినప్పటి నుండి పంట కోతవరకు చేపట్టే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ఫార్మర్స్ డైరీలో నమోదుచేయాలని వారికి తెలియజేశారు. ప్రస్తుతం బెట్ట పరి స్థితిలో ఉన్న సెనగను కాపాడుకోవడానికి 13045తోపాటు నానో యూరియా కలిపి కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, సావిత్రి, రైతులు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీతో మంగళగిరి బయలుదేరిన వాకా

**ఆనం, ఉగ్ర, కందుల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వాకా**

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజక వర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి, తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారా యణరెడ్డి ఆధ్వర్యంలో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి శుక్రవారం ఆయన భారీ ర్యాలీగా బయలుదేరారు. తొలుత స్థానిక విశ్వనాధపురంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వాకా వెంకటరెడ్డి, టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ వాహనాలతో పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్ చేరుకున్న నాయకులు



కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తల నినాదాలతో పొదిలి పురవీధులు హోరెత్తాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వాకా వెంకటరెడ్డి వంటి బలమైన నేత టీడీపీలోకి రావడం శుభపరిణామమని కొనియాడారు. పొదిలి, మరి పూడి ప్రాంతంలో ఆయన చేరికతో పార్టీకి కొండంత బలం చేకూరిందని, నియోజకవర్గ అభి వృద్ధిలో అందరం కలిసి ముందుకు సాగుతామని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం రాజధాని అమ రావతిలోని పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వాకా వెంకటరెడ్డి పార్టీ కండువా కప్పుకొని, తెలియపరతీర్థం పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి, పొదిలి మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వాకా వెంకటరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాతిమా 195వ జయంతి వేడుకలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: భారత ముస్లిం ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా 195వ జయంతి వేడుకల సందర్భంగా బేస్తవారిపేటలోని ఎస్కే నేచురల్స్ ఆఫీసు ఫైవ్ అంతస్తులో నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్రబిసి పెన్షనర్స్ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు, వైస్ చైర్మన్ కె.చెన్నయ్య, కార్యదర్శి సిద్ధిక్, వీఆర్వో శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నాగమల్లి ప్రసాదరావు, ప్రభాకర్, ఏ.నాగేశ్వరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## సఖీ వన్ స్టాప్ సెంటర్‌కు అత్యవసర రెస్క్యూ వాహనం

**ప్రారంభించిన కలెక్టర్**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న మహిళలను బాలికలను ప్రెస్ రెస్క్యూ చేయు టకు సురక్షతమైన ప్రాంతాలకు తరలించుటకు మహిళాభివృద్ధి శిశు సంక్షమ శాఖ మిషన్ శక్తి పథకం ద్వారా నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ వారికి కేటాయించిన అత్యవసర సేవల వాహనాలను జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ప్రకాశం భవనం ఆవరణలో ప్రారంభిం చారు. ఈ వాహనం ద్వారా అత్యవసర విపత్కర పరిస్థితుల్లో ఉన్న మహిళలు, బాలికలను రక్షంచి సురక్షత ప్రాంతాలకు తరలించే వెసులుబాటు ఉందని, ఇబ్బందుల్లో ఉన్న మహిళలు లేదా ఇబ్బందుల్లో ఉన్న పిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ 181 లేదా 1098 కు కాల్ చేసి తక్షణ సేవలను పొందవచ్చు అని, సఖి వన్ స్టాప్ సెంటర్లు 24 గంటలు అందుబాటులో ఉండి తాత్కాలిక ఆశ్రయం తక్షణ వైద్య సహాయం, పోలీస్ సహాయం, న్యాయ సహాయం, కౌన్సిలింగ్, తదితర సేవలను అందజేస్తాయని, అవసరమైన మహిళలు ఈ సేవలను వినియో గించుకోవాలని మహిళలు, పిల్లల సమస్యల గురించి వాటి పరిష్కార మార్గాల గురించి జనం లో ఓఎస్సీ డీసీపీయుల ద్వారా విస్తృత అవగా హన కల్పించాలని తెలిపారు. జండా ఊపి అత్యవసర రెస్క్యూ వాహనమును ప్రారంభిం చారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సువర్ణ, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్, జ్యోతి సుప్రియ, డిసిపిఓ పి దినేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో జాలిరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని శ్రీ సాయి పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. భోగిమంటలతో కార్యక్రమాన్ని ప్రారంభించి లక్ష్మదేవి, సరస్వతి దేవి పూజలు నిర్వహించి చిన్నారులను భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మంచి నడవడికను, తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ, దేవుని పట్ల భయభక్తులు కలిగి, ప్రతి పండుగను ఎంతో శ్రద్ధతో జరుపుకుంటూ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటూ విద్యార్థులను భోగి పండ్లు పోసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ, ప్రిన్సిపల్ ఎల్.మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల పట్టణాభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: కొత్త సంవత్సరంలో సరికొత్త ప్రగతితో బాపట్ల పురపాలక సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందమైన నగరంగా బాపట్లను ఆవిష్కృతం చేసే క్రమంలో ఆయా నిధులను వెచ్చించేందుకు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులను సమకూర్చటంతో పాటు, పట్టణ పరిధిలో అన్ని మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నారు. లక్ష జనాభా కు సమీపంలో ఉన్న జిల్లా కేంద్రం బాపట్లను అన్ని విధాల అభివృద్ధి చేసే అవకాశాలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కొత్త ఏడాదిలో తొలిసారిగా బాపట్ల పురపాలక సంఘానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తో కలసి బాపట్ల విజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బాపట్ల పురపాలక సంఘంలో గత ఏడాది పాతిక కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం జరిగిందని చెప్పారు. రోడ్ల నిర్మాణం, అందమైన పార్కులు, చెత్త సేకరణకు సంబంధించి దాదాపు 8 కోట్లతో నిర్మాణాత్మకమైన ప్రణాళిక అమలు చేయడం జరిగింది. సెంట్రల్ లైటింగ్ , గ్రీనరీ కోసం కోటి రూపాయల వరకు వెచ్చించారు. తాజాగా ఒక దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం మంజూరు చేసిన మూడు కోట్ల రూపాయలతో తాజాగా టీచర్స్ కాలనీ లో బైపాస్ రోడ్డు ను కలుపుతూ కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. చిల్లర గొల్లపాలెం కాలనీలో డ్రైనేజీల నిర్మాణం కోసం 30 లక్షలు కేటాయించారు. రాజీవ్ గాంధీ కాలనీలో డ్రైన్ల ఏర్పాటుకు 50 లక్షలు, 11వ వార్డు శ్రీనివాసనగర్ కాలనీలో 10 లక్షలు డ్రైనేజీల అభివృద్ధికి వెచ్చించబోతున్నారు. వివేకానంద కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి పది లక్షలు, పాలిటెక్నిక్ కళాశాల వద్ద బీటీ రోడ్ల కోసం కోటి రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. భవిష్యత్తులో బాపట్ల పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించేందుకు కృషి జరుగుతున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పురపాలక మంత్రి నారాయణ , మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## చైనా మంజా విక్రయం చట్టరీత్యా నేరం: ఎస్ఐ



దర్శి, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరు వెళ్లిన వెళ్ళితే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని, వ్యాపారస్తులు చైనామంజాలు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యం.మురళి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మురళి మాట్లాడుతూ మీ సరదా ఇతర ప్రాణాల మీదకు తెచ్చే విధంగా యువత ఉండకూడదన్నారు. సంక్రాంత్రి పండగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం మన ఆనవాయితీని చైనా మంజాలతో కూడిన పతంగులు ఎగురవేయవద్దన్నారు. సెలవులకు ఇంటికి వచ్చే విద్యార్థులు కాలవలో కుంటలు చెరువులు వద్దకు ఈతకు వెళ్ళవద్దని ఎస్ఐ సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కాలువలు కుంటలు చెరువులు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. మండల ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు ఎస్ఐ మురళి తెలిపారు.





## సూర్యలంక సముద్ర ప్రాంతంలో పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక సముద్ర ప్రాంతంలో అభివృద్ధి పనుల పురోగతిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ ని ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద 97 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న పనులపై ఆయన ఆరా తీశారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిర్మాణాలకు కేటాయించిన స్థలమును మ్యాప్ ద్వారా ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సూర్యలంక బీచ్ లో చేపట్టిన పనులన్నీ సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని, పనుల పురోగతికి సంబంధించి వారం వారం నివేదికను అందజేయాలని ఆయన పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల తహసిల్దార్ సలీమా, బాపట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, మండల ఎంపీడీవో, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవికి సారె సమర్పించిన చిన్నజీయర్‌స్వామి భక్త బృందం





కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడు గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాసం మాసంను ప్రతిరోజు కురిచేడు కోదండ రామస్వామి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రాతఃకలంలోనే మహిళ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ ఆలయ పూజారి శ్రావణ్ శర్మ సూచనల మేరకు ప్రతిరోజు ఒక ప్రత్యేకమైన పూజా విధానాన్ని పారాయణాన్ని చూస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో చిన్న జీయర్ స్వామి భక్త బృందం సభ్యులు ఎంతో ఘనంగా గోదాదేవికి సారె ను సమర్పించడం జరిగింది. అనంతరం అధిక సంఖ్యలో మహిళా భక్తులు సామూహికంగా భక్తిశ్రద్ధలతో గోదారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమ సమర్పించి, హారతులు అందించారు. ఈ కార్యక్రమంలో గోదాదేవికి ప్రీతిపాత్రమైన విధంగా సంప్రదాయ బద్ధంగా, పూజలు చేసి పిండి వంటలు, పండ్లు పూలతో కూడిన సారె ను సమర్పించటం భక్తులకు ఎంతో ఆనందాన్ని చేకూర్చింది. అంతేకాక ఆలయ పూజారి శ్రావణ్ మాట్లాడుతూ ధనుర్మాసం శ్రీ మహా విష్ణువుకు ప్రీతిపాత్రమైన మాసం కనుక వైష్ణవ సాంప్రదాయంలో భాగంగా తిరుప్పావై పారాయణాలతో పూజలు నిర్వహించటం గ్రామ ప్రజలకు మంచి ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కోదండ రామాలయం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించడం అందుకు ఆలయ ధర్మకర్త వెంకట సుబ్బయ్య గుప్తా కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం భక్తులు వారి దంపతులను దుశ్యాలతో సన్మానాలు చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై డ్వాక్రాసంఘాలకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు పొదుపు మహిళలకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో చివరిరోజు శుక్రవారం గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎపియం లక్ష్మనారాయణ, ప్రకృతి వ్యవసాయ అధికారి ఖాశిం, ఐసిఆర్పిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానం పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని పంటలకు పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి సాధించడానికి వీలవుతుందని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం గురించి పొదుపు మహిళలు గ్రామస్థులకు అవగాహన కల్పించాలని తెలిపి వ్యవసాయ పద్ధతులను వివరించారు.అదేవిధంగా గ్రామాల్లో ప్రణాళికబద్ధంగా మౌళిక వసతుల కల్పనకు కృషిచేసి ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి డ్వాక్రా సంఘాల మహిళలు కృషిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు యం.వి.నారాయణమ్మ, కాశయ్య, మస్తాన్ రెడ్డి, సిబ్బంది, విఓఏలు పాల్గొన్నారు.



## జడ్పీ హైస్కూలులో సంక్రాంతి సంబరాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో సంక్రాంతి పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు తలమల దీప్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ప్రతి శనివారం నో బ్యాగ్ డే నిర్వహించాలనే నిర్ణయం ఇదే లక్ష్యంతోనని తెలిపారు. కార్యక్రమంలో ఆరవ తరగతి విద్యార్థి పృథ్వీ రూపక్ హరిదాసు వేషంతో అలరించాడు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయిని లలితా పరమేశ్వరి తెలుగు సంప్రదాయాల సంరక్షణపై పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సిబ్బందితోనే వ్యవసాయ రంగం అభివృద్ధి : కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



క్షేత్రస్థాయి సిబ్బంది పని తీరుతోనే వ్యవసాయ రంగం, తద్వారా జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.తెలిపారు. జాతీయ ఆహార భద్రత, పోషకాహార లోపం నివారణ ప్రత్యేక కార్యక్రమాలపై మండల వ్యవసాయ అధికారులతో శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాల్ లో సమావేశం జరిగింది. అనంతరం మండల వ్యవసాయ అధికారులు రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్, వీఏవోలు రూపొందించిన క్యాలెండర్ లను కలెక్టర్ విడుదల చేశారు. యూరియా అధికంగా వినియోగించడంతో వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ అధికారుల్లో నాయకత్వ లక్షణాలు మరింత మెరుగుపడాలని కలెక్టర్ చెప్పారు. అవి తక్కువగా ఉండడంతోనే ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేకపోతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులకు ఉన్న అధికారాలను కాగితాలకు పరిమితం చేయడం కాదని సంక్షేమ ఫలాలు అట్టడుగున ఉన్న వారికి అందించడమే ముఖ్యమన్నారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు ఆధునికీకరణను సంతరించుకుంటూ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలైన తరువాత వ్యవసాయ శాఖతో తొలి సమావేశం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. రైతులకు అందించే సేవలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ, స్పందన తెలుసుకోవడానికి ఐవీఆర్ఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు వివరించారు.



## జడ్పి ఉన్నత పాఠశాలలో గ్రౌండర్ బహుకరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ 6వ వార్డు యాదవ బజారు నందు ఉన్న జిల్లా పరిషత్ బాల బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భోజన సమయాన్ని తగ్గించి రుచికరమైన ఆహారాన్ని అందించాలి అనే ఉద్దేశంతో శివపురం ఆంజనేయులు గ్రైండర్ భాహుకరణ చేశారు పాఠశాల యాజమాన్యం పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భాహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి కృష్ణ కిశోర్ రెడ్డి మాట్లాడుతూ మీరు అందరూ క్రమశిక్షణ కలిగి ఉండాలి అని ఒక లక్ష్యం పెట్టుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానంలో చేరి మీ పాఠశాలకు ఉపాధ్యాయులకు మీ కన్న తల్లిదండ్రులకు మంచి పేరు గుర్తింపు తీసుకురావాలి అని తెలిపారు. ఆనంతరం పాఠశాల యాజమాన్యం కృష్ణ కిశోర్ రెడ్డిని, శివపురం ఆంజనేయులుని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు షేక్ గౌస్, ఎస్.వెంకటేశ్వర్లు, పిఎఫ్ హెచ్ ఎంపి ఎఫ్ హెచ్ఎం, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: శుక్రవారం బల్లికురవ మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి పలువురిని పరామర్శించారు. ముందుగా అంబడిపూడి గ్రామంలో దద్దాల మోహన్ రావు హార్ట్ ఎటాక్‌తో పరమపదించగా వారి నివాసానికి వెళ్లి మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. అలాగే కొత్తపాలెం గ్రామంలో తానికొండ పేరయ్య ఇటీవలే హార్ట్ ఎటాక్‌తో పరమపదించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బల్లికురవ గ్రామంలో అమృతపూడి ప్రశాంత్ ఇటీవలే మరణించగా నేడు వారి ఇంటికి వెళ్లి ప్రశాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, మండల అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, ఆదిశేషయ్య, పందిరి అంజిబాబు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## గంగాదేవిపల్లిలో సంక్రాంతి సంబరాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగదేవిపల్లి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు బి.రాజు నాయక్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించి విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. అనంతరం భోగి మంటలు వేశారు. ఉపాధ్యాయులు బత్తుల వెంకటేశ్వర్లు,నాగాంజలి, అనిత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ముగింపు వేడుక లు శుక్రవారం ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్ మాట్లాడుతూ స్పెషల్ క్యాంపులో విద్యార్థులు చేసిన సామాజిక సేవను కొనియాడారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## హనుమంతునిపాడులో సర్వసభ సమావేశం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం సర్వసభ్య సమావేశం ఎంపీపి గాయం సావిత్రి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ వివిధ శాఖల పనితీరు మీద సమీక్ష నిర్వహించి తగిన సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అభివృద్ధి అధికారి, తహసిల్దార్, వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## విక్రమ్ హైస్కూలులో సంక్రాంతి సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని రామ్ నగర్ 8వ లైన్‌లో విక్రమ్ హైస్కూల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పండుగ విశిష్టతను చాటిచెప్పేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ముగ్గుల పోటీలను నిర్వహించారు. భోగి మంటను వేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ చిరంజీవి, డైరెక్టర్ నరేంద్రలు మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, సిబ్బంది ఉన్నారు.











# పోలీస్ మైదానంలో సంక్రాంతి సంబరాలు

ఒంగోలు, మైజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ప్రకాశం, మార్కాపురం జిల్లాల మహిళ పోలీస్‌లు, వారి కుటుంబ సభ్యులతో కలసి వేడుకలలో పాల్గొన్నారు. ప్రధానంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్పీ సతీమతి శృతి దండు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులు ఒంగోలు పిటీసి ప్రిన్సిపాల్ రాధిక, జిల్లా కలెక్టర్ సతీమణి పి.సుజాత, ఒంగోలు ఎమ్మెల్యే సతీమణి దామచర్ల నాగసత్యలత హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ గ్రౌండ్స్‌లో ముగ్గుల పోటీలు, గొబెమ్మలు, ఎద్దుల బండ్ల, పొట్టేల ప్రదర్శన, గంగిరెద్దుల విన్యాసాలు, పొంగలి కార్యక్రమాలు, గాలిపటాల సందడి, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, పెయింటింగ్ పోటీల నిర్వహణతో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలతో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సందడి వాతావరణం నెలకొంది. సంప్రదాయ బద్దంగా కార్యక్రమాలు నిర్వహించటంతో పోలీసులలో ఆనందం వెల్లివిరిసింది. తెలుగువారి సంప్రదాయం, సంస్కృతి, మహిళా మూర్తుల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు రంగవాళ్లను తీర్చిదిద్దారు. వాటిని తిలకించిన అతిథులు హర్షం వ్యక్తం చేశారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. అతిథులు హాజరైన వారు న్యాయ నిర్ణేత వ్యవహరించి ముగ్గుల ప్రాముఖ్యత, వాటిలోని దాగి ఉన్న అంతర్గత భావం, సందేశం ఆధారంగా విజేతలను ప్రకటించారు. ఈ ముగ్గుల పోటీలో వంద మందికి పైగా పోలీస్ కుటుంబ సభ్యులు మరియు పోలీసులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్ఐ రమణ రెడ్డి, ఎస్సైలు, ఏఆర్ఎస్సైలు, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గీతాంజలి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

పొదిలి, మేజర్ న్యూస్ ; స్థానిక గీతాంజలి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ భాగ్యలక్ష్మ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణ అంతా పండగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేశారు.పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేసి, సంప్రదా యబద్ధంగా పొంగళ్ళు వండారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల సందడి మధ్య వేడుకలు మిన్నంటాయి. విద్యార్థినులు



రంగురంగుల రంగవల్లులు దిద్ది, తెలుగింటి వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. భోగి మంటల చుట్టూ విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అత్యంత ఉత్సాహంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్ర మాలు సంక్రాంతి పాటలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దుర్గాప్రసాద్, ప్రజల, ప్రిన్సిపల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ వేడుకలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.



## సమస్యలు సృష్టించకండి పరిష్కారాలు చూపండి : డిపిఓ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సమస్యలు ఏమైనా ఉంటే సృష్టించడం మంచి పద్ధతి కాదు వాటిని పరిష్కారానికి మార్గం చూపుటకు ప్రయత్నం చేయాలి జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంకు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలు తీష్ట వేసి ఉండటం గ్రామం నుంచి ప్రజలు ఫిర్యాదు చేయటం సమస్యలకు పరిష్కారం కాకపోవటం లాంటి ఫిర్యాదు రావడంతో తను ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. వెంటనే గ్రామాల్లో ఉన్న సమస్యను పరిష్కారం చేయాలన్నారు ప్రధానంగా గ్రామంలో వీధిలైట్లు సైడ్ కాలువలు చెత్తా చెదారాన్ని రోడ్ల మీద పశువులు కట్టి వేయకుండా చూడాల్సిన బాధ్యత కూడా పంచాయతీ కార్యదర్శి అని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో తాగునీటి సమస్య ఏమైనా ఉన్నాయా ఉంటే చెప్పండి అని ప్రశ్నించారు అలాగే రెండు రోజుల్లో వీధిలైట్లు ఎక్కడైతే వెలగకుండా ఉన్నాయో అక్కడ వెలిగించి వెంటనే తనకు వాట్సాప్‌లో ఫోటోలు అందజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి పద్ధతి మార్చుకోవాలి గ్రామ ప్రజలతో మమేకమై గ్రామాన్ని అభివృద్ధి బాటలు నడిపించాలి మళ్లీ ఈ గ్రామం నుంచి సమస్యలపై ఫిర్యాదులు రాకుండా చూడాల్సిన బాధ్యత కూడా పంచాయతీ కార్యదర్శి అని డిపిఓ వెల్లడించారు. ఈయన వెంట డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి షఫీ, జనసేన పార్టీ అధ్యక్షుడు శశిభూషణం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర సహకారంతో పంచాయతీ అభివృద్ధి

### ఏ.కొత్తపల్లిలో వీధిలైట్లు వేయించిన సర్పంచ్ ముప్పాళ్ల

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల నారాయణరాజు అధ్వర్యంలో ఎల్ఇడి వీధిలైట్లు శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో పంచాయతీ ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారుల శుభ్రత, తాగునీటి వసతులు ఇతర అవసరమైన వసతుల ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు అందులో భాగంగా గ్రామంలో ఎల్ఇడి లైట్లు ఏర్పాటు



చేస్తున్నట్లు కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి మౌళిక వసతుల కల్పన, ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నట్లు సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల నారాయణరాజు దంపతులు, భైరవకోన ట్రస్ట్ మెంబర్ వెంకటరాజు, గ్రామపెద్దలు, స్థానికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న ఆణిముత్యాలకు ఆత్మీయ సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏడుగుండ్లపాడు గ్రామ గౌరవాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన మన ఊరి ఆణిముత్యాలకు ఈనెల 11వ తేదీన గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఆత్మీయ సన్మానగ్రహితలు దగ్గుపాటి వెంకట్రావు, మండువ సతీష్, గాలి మాధవీలత, డియన్‌వి ప్రసాద్ స్థపతిలను సత్కారిస్తున్నట్లు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా ఆహ్వాన కమిటీ సభ్యులు తెలియజేశారు.

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

సూర్యప్రతినిధి, బాపట్ల



రాజముద్రతో రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కోరారు. రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, మండల తహసిల్దార్లతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రీ సర్వే పట్టాదారుపాసుపుస్తకాలను ఈనెల 12వ తేదీలోగా లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంపిణీ కార్యక్రమంలో ఈకెవైసీ ప్రక్రియ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇంకొల్లు మండలంలో 8 శాతం, వేటపాలెం మండలం కడవకుదురు గ్రామంలో 7.96 శాతం ఉండడంపై అరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. పాసు పుస్తకాలాన్ని సిద్ధంగా ఉన్నప్పటికీ జాప్యం జరగడం ఏమిటని ప్రశ్నించారు. 30 గ్రామాలలో నాలుగో విడత రీ సర్వేలో జరుగుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తదుపరి రీ సర్వే నిక్కచ్చిగా ఉండాలన్నారు. రీ సర్వే జాగ్రత్తగా చేస్తేనే భూ సమస్యలన్ని పరిష్కారమవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం సమర్ధంగా నిర్వహిస్తుంద న్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా విచారించి సంబంధిత వెబ్ సైట్ లో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. సాధా రణంగా వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాల విచారణ వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడా లన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు వస్తే వెంటనే స్పష్టమైన నివేదిక ఇవ్వాలన్నారు. నీటి తీరువా పన్నులు లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. పన్నుల వసూ లులో జాప్యం ఉండరాద న్నారు. ఇంటి నివేశన స్థలాలు, గృహ నిర్మాణాల కొరకు నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని పలు సూచన లు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మి, లావణ్య, సర్వే ల్యాండ్ ఏడి అల్తాఫ్, ఇ డిఎం కుమార్ రాజన్ పాల్గొన్నారు.



## సమన్వయంతో మండల అభివృద్ధికి కృషిచేయాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎం.పి.పి. నలమలపు అంజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి. అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అదేవిదంగా పశువులకు నీటితొట్టులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. తేళ్ళ రవికుమార్, సూపరింటెండెంట్ దక్షణామూర్తి, విద్యుత్ శాఖ అధికారి సత్యనారాయణ, వ్యవసాయాధికారి పి. వెంకట్రావు, ఐ.సి.డి.యస్. సూపర్ వైజర్లు ప్రమీల, శ్రీదేవి, ఏ.పి.ఎం. నరేంద్ర, ఏ.పి.ఓ. రవిబాబు, సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి.లు, కార్యదర్శులు, సహకారసంఘ అధ్యక్షలు, వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.



## వెట్టిచాకిరి లేని జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి : కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

వెట్టి చాకిరి లేని జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బానిస కూలీల వ్యవస్థ నిర్మూలన కమిటీ, జిల్లాస్థాయి బాల కార్మిక నిర్మూలన కమిటీ, జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ, ఇ-శ్రమ జిల్లా స్థాయి కమిటీల సమావేశం కలెక్టరేట్ లో సుదీర్ఘంగా జరిగింది. బానిసలుగా ఉన్న కూలీలను గుర్తించడం, వారికి విముక్తి కల్పించడం అనంతరం పునరావాసం కల్పించడం అధికారుల విధులలో భాగమన్నారు. చట్టానికి తగినట్టుగా అధికారులు పనిచేయాలన్నారు. చట్టం అమలు తీరును పర్యవేక్షించడం జిల్లా అధికారుల బాధ్యతేనన్నారు. కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రధానంగా వ్యవసాయం, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగం, రాతి గనులు, తాపీమేస్త్రి పని, గృహ సేవలు, వస్త్ర పరిశ్రమలలో బానిసలుగా మారిపోతుంటారని, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ రూపంలోనూ కనిపిస్తుందన్నారు. ఇలాంటి ప్రాంతాలలో దాడులు నిర్వహించాలన్నారు. బాధ్యులుంటే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాల కార్మిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. గడిచిన రెండు నెలలలో జిల్లాలోని పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించగా 13 కేసులు నమోదైనట్లు చెప్పారు. సదరు దుకాణాల యజమానులకు రూ.36వేలు జరిమానా విధించామన్నారు. ఇలాంటివి పనరావృతమైతే కఠినంగా వ్యవహరించాలన్నారు. డ్రాప్ అవుట్స్ 1,100 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 1,400లకు చేరడం ఏమిటని ప్రశ్నించారు. బడి ఈడు పిల్లలంతా పాఠశాలలోనే చదువుకోవాలన్నారు. ఇందుకోసం కచ్చితంగా టాస్క్ ఫోర్స్ కమిటీలోని అధికారులు తనిఖీలు, దాడులు చేయాలన్నారు. అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ రికవరీ



వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలానికి చెందిన కావూరు సుబ్బయ్య ఇటీవల తన విలువైన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకోవడంతో స్థానిక వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా స్పందించిన వేటపాలెం ఎస్సై జనార్ధన్ ఆధునాతన సాంకేతికతను వినియోగించి మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా గుర్తించి రికవరీ చేశారు. శుక్రవారం ఫోన్ లభించిన విషయాన్ని బాధితుడికి తెలియజేసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, ఆయనకు మొబైల్ ఫోన్‌ను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ, ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల చోరీలు, పోగొట్టుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే అధిక విలువ గల మొబైల్ ఫోన్లను తక్కువ ధరకు సెకండ్‌హ్యాండ్ రూపంలో విక్రయించేందుకు ప్రయత్నించే వ్యక్తుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లను కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. అటువంటి ఫోన్లు చోరీకి సంబంధించినవై ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాటిని కొనుగోలు చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని స్పష్టం చేశారు. పోలీసుల సత్వర స్పందనతో తన పోగొట్టుకున్న ఫోన్ తిరిగి లభించడంపై కావూరు సుబ్బయ్య ఆనందం వ్యక్తం చేస్తూ వేటపాలెం పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఆక్రిడ్జ్ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా నాగులుప్పలపాడు ఆక్రిడ్జ్ హైస్కూల్ డైరెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రంగులతో వివిధ వర్ణాలతో వేసిన రంగవల్లులు ఎంతో అలరించాయి. అలాగే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్విస్‌లో సంక్రాంతి సంబరాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఉత్సాహం జరిగాయి. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గొబ్బెమ్మ పాటలు పాడుతూ, ముత్యాల ముగ్గులు వేస్తూ అలరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులంతా సామూహికంగా పొంగలి వండి నైవేద్యంగా సమర్పించారు. భోగి మంటలు వెలిగించి ఆడి పాడారు. క్విస్ విద్యాసంస్థల అధినేత డా.నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డా.నిడమానూరి గాయత్రి దేవి విద్యార్థులకు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. క్విస్ స్కూల్లో విద్యార్థులకు భోగిపండ్లు పోశారు. గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డా.కమలేశ్వరి, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్ న్యూస్: స్థానిక నగరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి అల్లపర్రు ఫీడర్ మరమ్మతులు కారణంగా రేపు అనగా శనివారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని స్థానిక ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు. చల్లమ్మ-అగ్రహారం, బెల్లంవారిపాలెం, ఏలేటిపాలెం ఆక్వా సంబంధించిన విద్యుత్‌తోపాటు నగరం పంచాయితీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## చెరువులోకి దూసుకెళ్ళిన ఆర్టీసీ బస్సు

నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిరకాలవారిపాలెం గ్రామంలో తీవ్ర మలుపు వద్ద ఆర్టీసీ బస్సు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్ళింది. శుక్రవారం ఉదయం నగరం మీదుగా చీరాల నుంచి రేపల్లె వెళ్ళే క్రమంలో బాపట్ల డిపోకు చెందిన ఎపి29జడ్ 2878 నంబరు గల ఆర్టీసీ బస్‌కు బ్రేక్ ఫెయిల్ కావడంతో ఇది గమనించిన బస్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించటంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. బస్‌లో సుమారు 40 మంది ప్రయాణీకులున్నట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని రేపల్లె రూరల్ సీఐ సురేష్‌బాబు, రేపల్లె ఆర్టీసీ డిపో అధికారులు పరిశీలించి, చెరువులోకి దూసుకెళ్ళిన బస్‌ను బయటికి తీయించారు.

## పల్లెపాలెంలో ఎగ్స్ హేచింగ్ నెక్స్ ఏర్పాటు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కే.పల్లెపాలెం నందు ఎగ్స్ హెచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని విజయవాడ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బంగారు రాజు అన్నారు. శుక్రవారం కే.పల్లెపాలెం నందు విజయ ఎగ్స్ హేచింగ్ కేంద్రంను లాంఛనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి హేచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రేమానంద హాస్టల్ ఎదురు పల్లెపాలెం మొదటి లైన్ ఫోర్త్ హౌస్ నందు ప్రారంభించారు. ఈ కేంద్రంలో 6000 గుడ్లు ఒకేసారి పొదిగించబడే శక్తి కలిగి ఉంటుందన్నారు. గుడ్లు పొదిగించడంతోపాటు పిల్ల ఏర్పడిన తర్వాత దానికి సంబంధించిన మందులు వ్యాక్సిన్ అందిస్తామన్నారు. ఇంక్యుబెటర్‌లో 18 రోజులు గుడ్లు ఉంటాయని, మిగిలిన మూడు రోజులు బ్రౌడర్‌కు వెళ్తాయి అన్నారు. ఒక్కొక్క గుడ్డుకు 15 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, సుబ్బారావు, ఎల్లమంద స్వాములు రెడ్డి, శ్రీను వెంకట్రావు, బాబులు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా కాకతీయ కమ్మ సేవా సమాఖ్య ఆత్మీయసత్కారం






ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆధునిక నాగరికత మోజులో డబ్బు వ్యామోహంతో పరుగులు తీస్తూ కుటుంబ విలువలు సాంప్రదాయాలు మర్చిపోతున్న నేటి యువతను చూస్తే బాధేస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికరాలు శ్రీమతి భారతీయం సత్యవాణి చెప్పారు. మన పూర్వీకులు ఎంతో గొప్పదైన సంస్కృతిని మనకు నేర్పించారని కానీ కాలం మారింది అంటూ మనం పరుగులు తీస్తున్నామే కానీ ఎప్పుడూ కాలం మారదని మనమే మారి ఆధునిక పోకడలతో మన కర్తవ్యాలను మర్చిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలో మనమంతా నడుం బిగించి మన మూలాలను మర్చిపోకుండా మన పెద్దలు నేర్పిన సంస్కృతిని ఇవాల్టి జనరేషన్ కి అందించాల్సిన బాధ్యత మన మీద ఉందని చెప్పారు. స్వప్రయోజనాల కోసం స్వార్థ రాజకీయాల కోసం నాయకులు వారికి అనుకూలంగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తారు కావున మనం ఎప్పుడు మన విలువలను మర్చిపోకూడదని చెప్పారు. వివాహ సమయంలో రకరకాల ఫంక్షన్లు చేసి లక్షలు లక్షలు డబ్బులు తగలేస్తున్నారని మూన్నాళ్ళకే ఆ వివాహాలు బెడిసిపోతున్నాయని చెప్పారు. కానీ వివాహాలు వీలైనంత సింపుల్గా చేయాలని పదేళ్లు కాపురం చేసి పిల్లాజెల్లతో బాగున్నప్పుడు ఎంతటి ఘనమైన ఫంక్షన్ అయినా చేసుకొని అందరిని పీల్చుకోవచ్చని పిల్లకి పెళ్లి నిశ్చయించినప్పుడే 10 సంవత్సరాలు అన్యోన్యంగా కాపురం చేస్తే ఆ తరువాత మా ఆస్తిపాస్తులు ఇస్తామనేది ముందు చెప్పాల్సిన అవసరం కూడా ఉందని నొక్కి చెప్పారు. మన పూర్వీకులు ఎంతో గొప్పదైన సంస్కృతిని మనకు నేర్పారని పంటలు ఇంటికి రాగానే చాకలి మంగలి కుమ్మరి మాదిగ సోదరుడు మాల సోదరుడు లాంటి అనేక కులాలను గౌరవిస్తున్న జాతి మనదేనని కావున మనం కూడా మిగిలిన అన్ని కులాలకు చేయి అందించి మన శక్తి మేరకు వారిని ఆదరించాలని కోరారు. దామచర్ల నాగసత్యలత మాట్లాడుతూ అత్యవసర పనిమీద ఎమ్మెల్యే గారు వేరే ఊరు వెళ్లాల్సి వచ్చిందని మనమంతా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ అభివృద్ధి చెందాలని సమాజ అభివృద్ధికి మన వంతు కృషి మనం చేయాలని అన్ని కులాలతో సఖ్యతగా మెలుగుతూ జీవనం సాగించాలని చెప్పారు. గ్రంథాలయ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ ముప్పవరపు సుచిత్ర మాట్లాడుతూ అందరం కలిసి మెలిసి ఉండాలని సమాజ అభివృద్ధిలో మన సామాజిక వర్గానికి ఉన్న పేరు ప్రకృతులు కాపాడుకోవాలని చెప్పారు. రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ బెజవాడ వెంకటరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా క్యాలెండర్-2008లో ప్రారంభమైందని అప్పటినుంచి దాదాపుగా అన్ని సంఘాలు మన క్యాలెండర్ రోల్ మోడల్ గా తీసుకొని ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఐదు మంది పేద విద్యార్థులకు లాప్టాప్‌లు 10 మంది పేద పిల్లలకు పదివేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్లు పంపిణీ చేశారు. అతిథులు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాఖ్య కార్యదర్శులు వెలగా కోటేశ్వరరావు, మాలెంపాటి కృష్ణారావు, గ్రానైట్ వ్యాపారి చింతల వెంకటేశ్వర్లు, నాగభైరవ సాహిత్య పెట్టిన అధ్యక్షులు నాగభైరవ ఆదినారాయణ జిల్లాలోని మిగిలిన అన్ని సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## వాహనచోదులకు సిఐ, ఎస్సై అవగాహన

రాచర్ల, మేజర్‌న్యూస్: స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రామకోటయ్య, రాచర్ల సబ్ ఇన్స్పెక్టర్ పి.కోటేశ్వరరావు రాచర్ల మండలం చెర్లోపల్లె క్రాస్ రోడ్డు దగ్గర వాహన చోదకులతో కలసి వాహన దారులకి, ప్రజలకి హెల్మెట్ ప్రాముఖ్యత గురించి, రోడ్డు మీద ప్రయాణించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకి అవగాహన కల్పించటం జరిగింది.

## చోళవీడు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

రాచర్ల, మేజర్‌న్యూస్: చోళవీడులోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులచే సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ముత్తుముల



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ను ఏర్పాటు చేశారు, ఇందులో భాగంగా అర్ధవీడు మండల ప్రజలు వారి సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యేకి విన్నవించుకోవడం జరిగింది. కొన్ని సమస్యలు అధికారుల సమక్షంలో వెంటనే పరిష్కారం చేశారు. మరికొన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ప్రజల వద్దకు పాలన అనే ఉద్దేశంతో మీ గ్రామానికి వచమూ అని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో ముందు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వీరితోపాటు అర్ధవీడు మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు, మాజీ యంపిటిసి పలుగుల్ల పురుషోత్తం రెడ్డి, మాజీ యంపిపి చేరెడ్డి కాశి రెడ్డి, కొణతశీ రంగారెడ్డి, లంకా రమణ, మారెడ్డి రంగారెడ్డి, షేక్ రెహమాన్, మొదాలా సుధాకర్, సూరే కిట్టయ్య, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరం గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మీ భూమి - మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ' కార్యక్రమంలో పాల్గొని అర్హత కలిగిన భూ యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో స్థానంలో ఇక 'ప్రభుత్వ రాజముద్ర'. గతంలో ప్రచారం కోసం వృధా చేసిన రూ.700కోట్ల ప్రజాధనానికి చెక్ పెడుతూ, "జగన్ ఫోటో అవుట్ - రాజముద్ర ఇను ఏపీ ప్రభుత్వం కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు గ్రామ సర్పంచ్ తాటి కొండ రేణుక.మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మండల వైస్ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు గొంది రమణారెడ్డి, నాగంబోట్లవారి పాలెం సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బయ్య, బీసీ సెల్ సీనియర్ నాయకులు పిన్నికి రమేష్ బాబు, సీనియర్ నాయకులు మానం రమేష్ బాబు, ఆర్.వెంకట్రావు, కైపు రామకోటిరెడ్డి, షేక్ కాలేశా వలి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని ఎస్టీప్రాథమిక పాఠశాల అదేవిధంగా ముండ్లపాడు ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు హరిదాసు వేషధారణ అదేవిధంగా ముగ్గుల పోటీలు,రంగవల్లిక నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారు సంప్రదాయంగా జరుపుకునే సంక్రాంతి పండుగను తెలుగువారి సంస్కృతికి అద్దంపట్టేలా సంబరాలు నిర్వహించడం అభినందనీయమని అదే విధంగా పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉత్సాహపరచడం మంచి పరిణామమని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రధానో పాధ్యాయులు లక్కిపోగు ఆంథోని, కె.చెన్నయ్య, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయా పాఠశాలలకు చెందిన గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెచ్చరిల్లుతున్న గొర్రెల దొంగతనం

### శంకరాపురంలో అప్రమత్తంగా ఉండాలని మైక్ ప్రచార నిర్వహిస్తున్న సర్పంచ్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గొర్రెల దొంగతనాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. ఉమా మహేశ్వర పురం శంకరాపురం, వేంపాడు గ్రామాలలో శుక్రవారం తెల్లవారుజామున గొర్రెల దొంగతనం జరిగాయి. ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు చెందిన నాలుగు గొర్రెలను దొంగలు ఎత్తుకెళ్లారు వేంపాడులో 3 శంకరాపురం గ్రామంలో రెండు పొట్టేలు ఎత్తు కెళ్ళుతుండగా చుట్టుపక్కల వాళ్ళు చూసి కేకలు వేయగా ఒక పొటేలు ఎత్తుకెళ్లి మరొకదాన్ని వదిలేసి వెళ్లారు. బొప్పూడి వారి పాలెం గ్రామానికి చెందిన తిరుపతయ్యకు చెందిన నాలుగు పొట్టేలను దొంగలు గురువారం ఎత్తుకెళ్లారు. పది రోజుల క్రితం పోలవరం గ్రామానికి చెందిన వెంకయ్యకు చెందిన నాలుగు గొర్రెలను దొంగలు ఎత్తుకెళ్లారు. శంకరాపురంలో గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి మైకు ద్వారా అప్రమత్తంగా ఉండాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. బస్సు పోస్కులు పశుపోషకులు గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండే ఎవరైనా కొత్త వ్యక్తులు కానీ అనుమానిత వ్యక్తులు గానిగ్రామంలోకి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని మైకు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## తిరుపతయ్యకి ఎస్‌టిఆర్ ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన మర్రి తిరుపతయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి (సుమిత్రమెష్యూ)నిట్ ఇంచార్జ్ దేవిరెడ్డి రాజ రామిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య, పగడాల శ్రీనివాసులురెడ్డి, మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షులు యేండ్లూరి అశోక్ పాల్గొని నివాళులర్పించారు.

## ఎంఇఓను అభినందించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:మండల విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డిని విద్యాశాఖ ఉన్నతాధికారులు గురువారం రాత్రి ఘనంగా సత్కరించి అభినందించారు. ఇటీవల పదవతరగతి విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన వందరోజుల ప్రణాళిక పర్యవేక్షణ అదేవిధంగా గ్యారంటీ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఖచ్చితంగా అమలుచేసేలా పర్యవేక్షణ చేసి కృషిచేసినందుకు ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డిని పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ.సుబ్బారెడ్డి, ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకలు సత్కరించి అభినందించారు.